నవతెలంగాణ
మెదక్
1
శుక్రవారం | 04 ఏప్రిల్ 2025 | www.navatelangana.com

ఓపెన్ స్కూల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- అడిషనల్ కలెక్టర్ బి.చంద్రశేఖర్



నవతెలంగాణ-సంగారెడ్డి

ఓపెన్ స్కూల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. గురువారం కలెక్టర్ మీటింగ్ హాల్లో జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంగారెడ్డిలో పదో తరగతి ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, 2:30 నుంచి 5:30 వరకు రెండు విడతలుగా నిర్వహిస్తున్నట్లు అన్నారు. డీఈవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. జిల్లాలో ఎస్ఎస్‌సీ 289 మంది, 704 మంది హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కఆర్డినేటర్ ఓపెన్ స్కూల్ ఎస్ వెంకటస్వామి, డీఎఅండ్ హెచ్ఓ డాక్టర్ గాయత్రి దేవి, అడిషనల్ ఎస్పీ సంజీవరావు డీఐఈఓ గోవింద రామ్ ఏడీఈ లావణ్య కుమారి, డీటీఓ అరుణ, ఎస్‌పీఓ కామేశ్వర్ రావు, ఎస్ఈఎం బి షేక్ పాషా, టీఎస్ఆర్టీ డీఎం ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

బాలాసదనం, శిశు గృహ సఖి భరోసా కేంద్రాల తనిఖీ



నవతెలంగాణ-సంగారెడ్డి

బాల సదనం, శిశు గృహ సఖి భరోసా లను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాల మేరకు ఈ తనిఖీ చేసినట్లు తెలిపారు. పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలన్నారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. అదేవిధంగా వారి బాగోగులను కూడా చూడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థుల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారన్నారు. మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలని అన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామన్నారు. ఏదైనా న్యాయ సహాయం కావలసినవారు న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించాలన్నారు.

లబ్ధిదారునికి ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే




నవతెలంగాణ-పటాన్‌చెరు

ఆపత్కాల సమయంలో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో సీఎంఆర్ఎఫ్ నిలుస్తోందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు పట్టణానికి చెందిన సురేందర్ రావు కుమార్తె కీర్తి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం కోసం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన రూ.రెండు లక్షల 60 వేల విలువైన ఎల్ఓసీని కీర్తి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మెన్ ప్రభాకర్, మాణిక్ ప్రభు, శ్రీ రాములు, రాజన్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికి రేషన్ కార్డులు ఇవ్వాలి

- దరఖాస్తు చేసుకున్న పేదలకు రేషన్ బియ్యం ఇవ్వాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన పేదలందరికి రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వంను డిమాండ్ చేశారు. గురువారం సంగారెడ్డి కేకే భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తు చేసుకున్న ప్రతి పేద కుటుంబంకు రేషన్ కార్డులు ఇస్తానని హామీ ఇచ్చిన నేటికీ నేర వేరలేదని విమర్శించారు. రేషన్ కార్డులు అందక పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి పేద కుటుంబంకు రేషన్ బియ్యం ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేసిన ఆచరణకు రావటం లేదన్నారు. పేదలందరికి రేషన్ కార్డులు, బియ్యం ఇవ్వాలని ప్రభుత్వంను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు రాజయ్య, యన్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

ఢిల్లీలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత సాధించాలనే లక్ష్యంతో కేంద్ర మంత్రి డా. వీరేంద్ర కుమార్‌తో చర్చలు జరిపి సామాజిక న్యాయం గురించి నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డితో పాటు ఇతర మంత్రులు బీసీ నాయకులు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కోరారు.. రాష్ట్రంలో కుల ఘనన చేసి అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్లు బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపడం జరిగిందని మహేష్ కుమార్ కేంద్ర మంత్రికి వివరించారు. కేంద్రం ఆమోదించి రిజర్వేషన్లు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించారని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, ఎంపీ మల్లు రవి, సహచర ఎమ్మెల్యేలు నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ మున్సిపాలిటీగా 'నారాయణఖేడ్'



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

నారాయణఖేడ్ మున్సిపాలిటీలో 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాల్లకు ప్రాపర్టీ టాక్స్ వసూల్లో టార్గెట్‌ను ఛేదించినందుకు ఉత్తమ మున్సిపాలిటీగా ఎంపికయ్యింది. ఈ సందర్భంగా గురువారం మున్సిపల్ కమీషనర్‌కు తెలంగాణ మున్సిపల్ డైరెక్టర్ (సీడీఎంఏ) అవార్డును ప్రధానం చేశారు. ఈ అవార్డు నారాయణాఖేడ్ మున్సిపాలిటీకి దక్కడంలో అందరు మున్సిపల్ సిబ్బంది కృషి ఎంతో ఉందని ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ జే జెగ్జీవన్ తెలిపారు.

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత



నవతెలంగాణ-ఝరాసంగం

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యతని టీపీసీసీ సభ్యులు ధనలక్ష్మి, మాజీ మంత్రి చంద్రశేఖర్‌లు అన్నారు. గురువారం మండల పరిధిలోని బర్దీపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన జైభీం, జై బాపు, సంవిధాన్ రాజ్యంగ పరిరక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం అమలుకు 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా జాతీయ కాంగ్రెస్, ఏఐసీసీ, పీసీసీ ఆదేశాలు మేరకు ఈ కార్యక్రమాని నిర్వహిస్తున్నామన్నారు. కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా ఈ కార్యక్రమాని చేపడుతున్నామన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. అనంతరం బర్దీపూర్‌లోని దత్తగిరి ఆశ్రమంలో వారు ప్రత్యేక పూజలు చేశారు. ఆశ్రమ పీఠాధిపతి వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహారాజ్ శాలువ, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ గౌసొద్దిన్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు హనుమంతురావు పాటిల్, కాంగ్రెస్ నాయకులు శంకర్ పాటిల్, శేఖర్ పటేల్, వేణుగోపాల్, పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు 20 మేకలు మృత్యువాత



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

పిడుగుపాటుకు గురై 20 మేకల మృత్యువాత పడిన సం ఘటన సదాశివపేట మండ లంలో ఇశ్రీ తాబాద్ గ్రామంలో గురు వారం చోటుచేసుకుంది. బాధి తులు తెలిపిన వివ రాల ప్రకారం.. గ్రామానికి చెందిన బలరాం లచ్చయ్య మేకలను మేపుతుండగా, మధ్యాహ్నం మూడు గంటల సమయంలో వర్షం రావడంతో అన్ని మేకలు సమీపంలోని చెట్ల కిందికి వెళ్లాయి. ఆ సమయంలో పిడుగు పడటంతో మేకలన్నీ ఒక్కసారిగా చెలా చెదురుగా పడిపోయాయి. ఆ పిడుగుపాటుకు 20 మేకల మృత్యువాత పడ్డాయి. సుమారు రెండు లక్షల రూపాయలు నష్టపోయినట్లు బాధితులు వాపోయారు.

అగ్రకుల పెత్తందారులపై చర్యలు తీసుకోవాలి

- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్



నవతెలంగాణ-సంగారెడ్డి

అగ్రకుల పెత్తందారులపై చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం ఎదురు గూడెం గ్రామానికి చెందిన దళితులు మోహన్ రాజు, ఏసులపై అగ్రకుల పెత్తందారులు సంగెం నరసింహారెడ్డి, సంగెం ప్రశాంత్ రెడ్డిలు భూమిని కబ్జా చేయడమే కాకుండా దాడి చేయడం దారుణం అని ఆయన తీవ్రంగా బుధవారం ఖండించారు. దళితుల భూమి కబ్జా చేసి దాడికి పాల్పడిన సంగెం నరసింహారెడ్డి, సంగెం ప్రశాంత్ రెడ్డిలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలనీ డిమాండ్ చేశారు.

17 మంది తహసీల్దార్ల బదిలీ

- పలువురి పనితీరును బట్టి స్థాన చలనం
- బదిలీల్లో రాజకీయ ముద్ర

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

రెవెన్యూ శాఖలో కీలకమైన తహసీల్దార్లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సంగారెడ్డి జిల్లాలో ఏకంగా 17 మంది తహసీల్దార్లకు స్థాన చలనం తప్పలేదు. లాంగ్ స్టాండింగ్, మెరుగైన పనితీరు, ఇతర ఆరోపణల వంటి విషయాల్ని బట్టి ఆయా ప్రాంతాలకు బదిలీ చేసినట్లు తెలుస్తోంది. భూముల వ్యవహారం, రైతు సంక్షేమం వంటి కీలక పథకాల రిత్యా ఆయా ప్రాంతాలను బట్టి తహసీల్దార్లను బదిలీ చేయడంలో అధికార పార్టీ రాజకీయ ముద్ర ఉన్నట్లు తెలుస్తోంది. గుమ్మడిదల మండలంలోని ప్యారానగర్,నల్లవల్లిలో రాంకీ సంస్థ, జీహెచ్ఎంసీ సంయుక్తంగా ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డ్ విషయంలో స్థానిక తహసీల్దార్ గంగా భవానీని తప్పించి కలెక్టరేట్‌లో పరిపాలనా విభాగంలో పట్టున్న పరమేశంను తహసీల్దార్‌గా పంపారు.

పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ స్థానం
ఉమా శంకర్	సిర్గాపూర్	ఆందోల్
నజీం ఖాన్	కంగి	సిర్గాపూర్
సీ.బాస్కర్	నారాయణఖేడ్	కంగ్టి
హసీనాబేగం	మొగుడంపల్లి	నారాయణఖేడ్
ఎన్‌బీ విష్ణుసాగర్	ఆందోల్	మనూరు
యు.శ్రీనివాస్	రాయికోడ్	మొగుడంపల్లి
ఎం.వెంకటస్వామి	మనూరు	అమీన్‌పూర్
ఎం.పరమేషం	ఎఓ కలెక్టరేట	గుమ్మడిదల
పి.దశరథ	సూపరింటెండెంట్.జి	జహీరాబాద్
పి.ఆశాజ్యోతి	మునిపల్లి	కంది
బి.అశోక	సూపరింటెండెంట్	కొండాపూర్
వి.గంగాభవానీ	గుమ్మడిదల	మునిపల్లి
ఎస్.రవిందర్	జహీరాబాద్	సూపరింటెండెంట్.సీ
ఆర్.విజయలక్ష్మి	కంది	సూపరింటెండెంట్ .హెచ్
రసియా సుల్తాన	సూపరింటెండెంట్.డి	సూపరింటెండెంట్ జి
అంథోని	సూపరింటెండెంట్ హెచ్	ఎఓ కలెక్టరేట్
కె.విజయ్‌కుమార్	ఉప తహసీల్దార్ రాయికోడ్	రాయికోడ్

బదిలీల వివరాలు ఇలా...

సిర్గాపూర్‌లో పనిచేసిన ఉమాశంకర్ ఆందోల్‌కు బదిలీ అయ్యారు. కంగ్టి తహసీల్దార్‌గా ఉన్న నజీమ్‌ఖాన్‌ను సిర్గాపూర్‌కు, నారాయణఖేడ్ తహసీల్దార్‌గా ఉన్న సీ.బాస్కర్‌ను కంగ్టికి బదిలీ చేశారు. మొగుడంపల్లి తహసీల్దార్ హసీనాబేగంను నారాయణఖేడ్‌కు, ఆందోల్ తహసీల్దార్ ఎన్‌బీ.విష్ణు సాగర్‌ను మనూర్‌కు బదిలీ చేశారు. రాయికోడ్ తహసీల్దార్ యూ.శ్రీనివాస్‌ను మొగుడంపల్లికి, మనురు తహసీల్దార్ ఎం.వెంకటస్వామిని అమీన్‌పూర్‌కు బదిలీ చేశారు. కలెక్టరేట్ పరిపాలనా అధికారి(ఎఓ) పరమేషంను గుమ్మడిదల తహసీల్దార్‌కు పంపారు. జీ సెక్షన్ సూపరింటెండెంట్ పి.దశరథను జహీరాబాద్ తహసీల్దార్‌గా మునిపల్లి తహసీల్దార్‌గా ఉన్న పి.ఆశాజ్యోతిని కందికి బదిలీ చేశారు. హెడ్‌క్యాటర్ ప్రోటోకాల్ సూపరింటెండెంట్‌గా ఉన్న బి.ఆశోక్‌ను కొండాపూర్ తహసీల్దార్‌గా గుమ్మడిదల తహసీల్దార్‌గా ఉన్న గంగాభవానీని మునిపల్లికి బదిలీ చేశారు. జహీరాబాద్ తహసీల్దార్‌గా ఉన్న ఎస్.రవిందర్‌ను కలెక్టరేట్ సీ సూపరింటెండెంట్‌గా కంది తహసీల్దార్‌గా ఉన్న ఆర్.విజయ లక్ష్మిని హెడ్‌క్యాటర్ ప్రోటోకాల్ సూపరింటెండెంట్‌గా బదిలీ చేశారు. డి సెక్షన్ సూపరింటెండెంట్‌గా ఉన్న రాసీయా సుల్తానను జీ సూపరింటెండెంట్‌గా బదిలీ చేశారు. డీఎఓ ఆందోల్‌లో పనిచేస్తున్న ఆంథోనని కలెక్టరేట్ పరిపాలనా అధికారి (ఎఓ)గా బదిలీ చేశారు. రాయికోడ్ నాయబ్ తహసీల్దార్‌గా ఉన్న కె.విజయ్‌కుమార్‌ను రాయికోడ్ పూర్తి బాధ్యతలతో తహసీల్దార్‌గా బదిలీ చేశారు.

అనుమానాస్పదంగా వృద్ధ దంపతుల మృతి





నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు గ్రామానికి చెందిన ఇద్దరు వృద్ధ దంపతులు అనుమానాస్పద స్థితిలో మృ తి చెందారు. అనుమానాస్పద స్థితిలో చనిపో యిన వృద్ధ దంపతుల మరణానికి గల కారణాలు, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. రాజగోపాల్ పేట పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నంగునూరు మండల కేంద్రానికి చెందిన ఆవుల కొమురయ్య (80), ఆవుల భూదవ్వ (75) అనే ఇద్దరు వృద్ధులు అక్కెనపల్లి రోడ్డులో గల వారి వ్యవసాయ క్షేత్రంలోని రూమ్‌లో నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో గురువారం రోజున ఉదయం ఈ ఇద్దరు వృద్ధ దంపతులు ఎంతకు లేవకపోవడంతో సమీపంలోని రైతులు గమనించి వారి రూమ్‌కు ఉన్న డోర్‌ను బద్దలు కొట్టి చూడగా వృద్ధ దంపతులిద్దరు చనిపోయి ఉన్నట్లు గమనించారు. ఈ విషయాన్ని రాజగోపాల్ పేట పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఏసీపీ మధు, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీనివాస్, రాజగోపాల్ పేట ఎస్సై ఎండీ ఆసిఫ్, పోలీస్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతుల రూమును తనిఖీ చేసి, ఆ ఇద్దరి వృద్ధ దంపతుల మృతికి గల కారణాలపై పలువురిని విచారించారు. అనంతరం మృతదేహాలను పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం సిద్ధిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

ప్రతి ఒక్క రేషన్ కార్డుదారునికి సన్న బియ్యం

- త్వరలో ఇండ్లు, ఇండ్ల స్థలాల పంపిణీ
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



నవతెలంగాణ-జోగిపేట

రాష్ట్రంలోని ప్రతి ఒక్క రేషన్ కార్డుదారునికి సన్న బియ్యం అందించాలనే సంకల్పంతో మహత్తరమైన కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఉన్నారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఆహార భద్రత పథకంలో భాగంగా గురువారం జోగిపేట మార్కెట్ గంజ్‌లో ఏర్పాటు చేసిన సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో కొత్త రేషన్ కార్డులు అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామన్నారు. అందోల్ జోగిపేట ప్రతి పేద కుటుంబానికి ఇండ్లు మంజూరు చేస్తామని, త్వరలోనే అధికారులు మీ నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారని అన్నారు. కొంతమందికి ఇండ్ల స్థలాలు కూడా ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఒక్కొక్కటిగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ ముందుకు వెళుతుందన్నారు. జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన పథకాల్లో సన్న బియ్యం పథకం ఒకటన్నారు. ప్రతి రేషన్ షాప్ ద్వారా లబ్ధిదారులకు సన్న బియ్యం అందజేస్తారన్నారు. దొడ్డు బియ్యం పక్కదారి పడుతున్నాయన్న ఆరోపణలతో సన్న బియ్యం పేదలకు అందించాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఉగాది నుంచి ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు. సంగారెడ్డి జిల్లాలోని 846 చౌక ధరల దుకాణాల ద్వారా 3లక్షల 78, 728 తెల్ల రేషన్ కార్డులు, అందులో 26,115 అంత్యోదయ కార్డులు, 100 అన్నపూర్ణ కార్డుల ద్వారా 12 లక్షల 32,274 మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. పోషకాహార సన్న బియ్యాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని, ప్రతి ఒక్క లబ్ధిదారికి 6 కిలోల చొప్పున అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ మాధురి, జిల్లా పౌర సరఫరాల శాఖ డీఎం అంబదాస్ రాజేశ్వర్, జోగిపేట పాండు, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ ఎస్. జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ మక్త జగన్ మోహన్‌రెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ విష్ణు సాగర్, ఉప తహసీల్దార్ మధుకర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ నరేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ మండలాధ్యక్షులు శివరాజ్, మాజీ ఎంపీటీసీ వెంకటేశం, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

మెడికల్, నర్సింగ్ కళాశాలల హాస్టల్స్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి మెడికల్ కళాశాల, ఆందోల్ నర్సింగ్ కళాశాల లోని హాస్టల్స్ నిర్మా ణ పనులు వెంటనే పూర్తీ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్రవైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వైద్య, ఆరోగ్య, ఇంజనీరిం గ్ శాఖ అధికారులకు దిశ నిర్దేశం చేశా రు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తో కలిసి కలెక్టరేట్లోని మినీ స మావేశ మందిరంలో డి ఎంఅండ్‌హెచ్‌ఓ, టీజీ ఎంఎస్ ఐడీసీ ఇంజనీరింగ్ అధికారులు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్, సంబంధిత శాఖల అధికారులతో వైద్య,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులు , నిర్మాణం పనుల పై సమీక్ష గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ వైద్య శాఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు. మంత్రి మాట్లాడుతూ.. సంగారెడ్డి మెడికల్ కళాశాల ఆవరణలో ఉన్న ఖాళీ స్థలంలో విద్యార్థుల వసతి గృహం నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. తరగతి గదుల నిర్మాణం, అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయ భవనాల నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న అందోల్ నర్సింగ్ కళాశాల భవన నిర్మాణంతో పాటు విద్యార్థుల వసతి గృహం నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఆందోల్ ను మెడికల్ హబ్‌గా రూపొందించడంలో భాగంగా వట్పల్లి, కంకోల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవనాల నిర్మాణం పనులు వెంటనే పూర్తిచేసి ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి, నిర్మాణ పనుల్లో ఏవైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని , వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు.

అంబేద్కర్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్
- సదాశివపేటలో అంబేద్కర్ జీవిత చరిత్ర నాటక ప్రదర్శన





నవతెలంగాణ-మెదక్‌డెస్క్

సదాశివపేట పట్టణం లోని ఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో అభ్యుదయ ఆర్ట్స్ అకాడ మీ హైదరాబాద్ వారిచే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర (సంఘం శరణం గచ్ఛామి)నాటక ప్రదర్శన బుధవారం రాత్రి నిర్వహించారు. నాటకం ప్రారంభం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించా రు. ఈ సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. అభ్యుదయ ఆర్ట్స్ అకాడ మీ వారు బి.ఆర్ అంబేద్కర్ జీవితంలో అనేక ముఖ్యమైన ఘట్టాలను ఈ నాటకంలో వివరించారన్నారు. నాటకం నిర్వాహకులను, కళాకారులను అభినందించారు. ప్రతి ఒక్కరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. సామాజిక ఉద్యమ సీనియర్ నాయకులు రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఎం అనంతయ్య మాట్లాడు తూ.. అంబేద్కర్ తన జీవితంలో అనేక అవమానాలు కుల వివక్షతను ఎదుర్కొన్నారని అన్ని వర్గాల ప్రజల కోసం పనిచేశారని, ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మేధావి అని కొనియాడారు. అంబేద్కర్ కుల నిర్మూలన కోసం పోరాడారని వారి ఆశయ సాధన కోసం భావజాల వ్యాప్తికి 'సంఘం శరణం గచ్ఛామి' నృత్యరూప కంతో స్ఫూర్తి పొంది ఐక్యంగా పోరాడ ు దా వ ు ని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతా గోపాల్, బీసీ సంఘం జాతీయ కార్యదర్శి బీరయ్య యాదవ్, చింతా సాయి, కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ మాణిక్, పి.అశోక్, పట్టణ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గోంగులూరు ప్రభు, సీనియర్ న్యాయవాది దర్శన్, సామాజిక ఉద్యమ నాయకులు బాలరాజ్, లక్ష్మయ్య, విజయ రావు, బక్కన్న రాజు, సంజీవ రావు, చిత్తారి అనంతయ్య నాటక ఏర్పాటుకు సహకరించిన దాతలు సుదర్శన్, మధుచంద్ర గొల్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.





సమ్మెలతో కనువిప్పు కలగడం లేదు

- డంపింగ్ యార్డ్ తొలగించే నిర్ణయం తొందరగా తీసుకోవాలి
- గ్రామ ప్రజలమంతా కలిసి ప్రత్యక్షంగా మేమే తొలగించేస్తాం
- ప్రత్యేకంగా పోరాటానికి సిద్ధం
- గ్రామాల మహిళలు, ప్రజలు





నవతెలంగాణ-గుమ్మడిదల

సామరస్యంగా గాంధీయవాదంతో నిరవధిక సమ్మెలు చేస్తుంటే ప్రభుత్వానికి కనువిప్పు కలగడం లేదని, డంపింగ్ యార్డ్ ప్రభుత్వం తొలగించే నిర్ణయం తొందరగా తీసుకోకుంటే గ్రామ ప్రజలమంతా కలిసి ప్రత్యక్షంగా మేమే తొలగిస్తామని గ్రామ ప్రజలు మహిళలు ఆగ్రహం రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా చేస్తున్న నిరవధిక సమ్మెలు గురువారం 58 రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామ ప్రజలు మహిళలు యువకులు, రైతులు ఉద్యమాల పురిటిగడ్డ పునికిబుచ్చుకున్న నల్లవల్లి గ్రామ ప్రజల నిర్ణయం మేరకు ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమయ్యే సమయం ఆసన్నమవుతుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు. ఇప్పటీ వరకు ప్రభుత్వ అధికారుల, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కానీ కేవలం జిల్లా సీపీఐ (ఎం) నాయకుల మద్దతుతో ఇన్ని రోజులు సామరస్యంగా గాంధేయ మార్గంలో నిరవధిక సమ్మెలు కొనసాగిస్తున్నామన్నారు. వెంటనే మరో కారంచేడు ఉద్యమం లాగా కాకముందే రాష్ట్ర ప్రభుత్వం పచ్చని పల్లెటూరు వాతావరణంలో విషం చిమ్మే డంపు యార్డును రద్దు చేయాలన్నారు. నిరవధిక సమ్మెలు చేసుకుంటూ సంబంధిత శాఖ అధికారులందరికి తమ గోడును, ప్రాంతంకు జరిగే నష్టాన్ని వివరించిన, కాలయాపన చేస్తున్నారన్నారు. ఓపిక నశిండంతో ప్రత్యక్ష పోరుకు రెండు మూడు రోజుల్లో ప్రణాళిక సిద్ధం చేసుకుంటామన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సమాలోచన చేసి ప్రాంత ప్రజలు రైతుల మనోభావాలను గుర్తించి వెంటనే సీఎం రేవంత్ రెడ్డి డంపింగ్ యార్డ్‌ను తొలగిస్తున్నట్లు ప్రకటన చేయాలని విజ్ఞప్తి చేశారు.

మే 20న దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి

- కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు



నవతెలంగాణ-సంగారెడ్డి

మే 20న దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం సంగారెడ్డి జిల్లా మిషన్ భగీరథ జిల్లా కమిటీ సమావేశం సంగారెడ్డిలోని సుందరయ్య భవన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక హక్కులను హరిస్తూ చట్టాలను పెట్టుబడుదారులకు కార్పొరేట్ శక్తులకు చుట్టాలుగా మార్చిందన్నారు. పోరాడి సాధించుకున్న చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి పెట్టుబడుదాలకు అనుకూలంగా నిర్ణయాలు చేసిందన్నారు. కార్మిక వర్గం పోరాటం చేయడంతో ప్రస్తుతానికి ఆపిన ఈ చట్టాలను ఏప్రిల్ నుంచి అమలు చేస్తామని అంటుందన్నారు. కార్మికానికి వ్యతిరేకంగా ఏ చట్టం తెచ్చిన మోడీకి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. వెంటనే ఈ నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఐక్యంగా మే 20న సమ్మెకు అన్ని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని తెలిపారు. సమ్మెలో ప్రతి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని మే 20న జరిగే దేశ వ్యాప్త సమ్మె మోడీ ప్రభుత్వానికి గుణపాఠం కావాలని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌ను ఉపసంహరించుకొని కార్మిక వర్గానికి న్యాయం చేయాలని లేనిచో దేశ వ్యాప్త ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సుధాకర్, రాములు, నాయకులు కృష్ణ, వెంకటేష్, రాములు, ప్రభాకర్, సామెల్, రాజు, నారాయణ, నర్సింలు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

సమాజ శ్రేయస్సు కోసం కృత్రిమ మేధ



- గీతం అంతర్జాతీయ గ్రీన్ ఏఐ-2025 సదస్సులో పిలుపునిచ్చిన వక్తలు



నవతెలంగాణ-పటాన్ చెరు

సామాజిక శ్రేయస్సు కోసం కృత్రిమ మేధ (ఏఐ)ని ఉపయోగించుకోవడానికి ప్రభుత్వాలు, పరిశ్రమలు, విద్యా సంస్థల మధ్య అంతర్జాతీయ సహకారం అవసరమని విద్యావేత్తలు, నిపుణులు అభిప్రాయపడ్డారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'గ్రీన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇండస్ట్రియల్ అప్లికేషన్స్' (గ్రీన్ ఏఐ-2025) అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు గురువారం జ్యోతి ప్రజ్వలనతో లాంఛనంగా ప్రారంభమైంది. హైదరాబాదులోని విశ్వవిద్యాలయ ఎమెరిటస్ ప్రొఫెసర్ అరుణ్ కుమార్ పూజారి, ఒడిశాలోని ఫకీర్ మోహన్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ సచ్చిదానంద దేహూరి వంటి విద్యావేత్తలు ఈ సదస్సుకు శ్రీకారం చుట్టారు. సదస్సు సావనీర్‌ను ఆవిష్కరించారు. ప్రొఫెసర్ అరుణ్ 'ఇంటర్‌ప్రెటబుల్ క్లస్టరింగ్'పై లోతైన అవగాహన కల్పించారు. ఈ సదస్సు ఏఐ, అధిక-పనితీరు గల కంప్యూటింగ్‌లో కొత్త పరిశోధనా మార్గాలు, వినూత్న అంశాలతో స్ఫూర్తిస్తుందని ప్రొఫెసర్ అరుణ్ ఆశాభావం వ్యక్తపరిచారు. దక్షిణ కొరియాలోని యోన్సే విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ సంగ్-బే చో వర్చువల్‌గా 'డీప్ లెర్నింగ్ పై ఇటీవలి వినూత్న రచనలు: సాఫ్ట్ కంప్యూటింగ్ ల్యాబ్ దృక్పథాల'పై కీలకోపన్యాసం చేశారు. ప్రొఫెసర్ సచ్చిదానంద దేహూరి 'మెషిన్ లెర్నింగ్‌లో పరేటో ఫ్రంట్ ను వెలికితీయడం'పై ఉపన్యసిస్తూ, ఏఐ-ఆధారిత పరిష్కారాలలో ఆప్టిమైజేషన్ పద్ధతులపై విలువైన అంతర్దృష్టులను అందించారు. సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా అతిథులను స్వాగతించి, సత్కరించారు. ప్రపంచ వ్యాప్తంగా 262 పరిశోధనా పత్రాలు ఈ సదస్సులో సమర్పించారని, వాటిలో 40 పత్రాలు స్ప్రింగర్ ప్రచురణకు ఎంపికైనట్టు సదస్సు నిర్వాహకుడు డాక్టర్ శరత్ చంద్ర నాయక్ వెల్లడించారు.

నవతెలంగాణ
సంగారెడ్డి
2
శుక్రవారం | 04 ఏప్రిల్ 2025 | www.navatelangana.com

పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య

-రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ

నవతెలంగాణ-సంగారెడ్డి



పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య అని రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం స్థానిక సంగారెడ్డి పట్టణంలో దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్య అతిథిగా పాల్గొని, దొడ్డి కొమరయ్య విగ్రహానికి పూల మాలలతో ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలనకు, దొరల పెత్తందారీ విధానానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో 4000 మంది కార్యకర్తలు అమరులైనారు. ఆ కోవలో అమరుడై, తెలంగాణ సాయుధ పోరాటానికి తొలి అమరత్వాన్ని ఇచ్చి స్ఫూర్తినిచ్చినవారే దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ.. దొడ్డి కొమరయ్య గ్రామాల్లో ప్రజలు వెట్టిచాకిరి రద్దు కోసం ఉద్యమలు చేశారని గుర్తు చేశారు. గొప్ప పోరాట యోధుడుగా ప్రజల్లో చిరస్మయులుగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జగదీష్, వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మైనార్టీలకు అన్యాయం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

-ఎమ్మెల్యే చింతా ప్రభాకర్


నవతెలంగాణ-సంగారెడ్డి



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైనార్టీలకు అన్యాయం చేసిందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. గురువారం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హకీమ్, మైనార్టీ సోదరులు ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మైనార్టీల సంక్షేమానికి ఎన్నికల్లో 4000 కోట్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పెద్దల బడ్జెట్‌లో 3000 కోట్లు పెట్టారన్నారు. అందులో 1000 కోట్లు కూడా ఖర్చు పెట్టలేదని విమర్శించారు. ఖర్చు చేసిన కొద్ది పాటి రూపాయలు కూడా కేసీఆర్ ఏర్పాటు చేసిన మైనార్టీ గురుకులాల కోసం మాత్రమే ఇచ్చారన్నారు. ఇప్పటి వరకు షాది ముబారక్, తులం బంగారం మాటే లేదన్నారు. ఈ కార్యక్రమంలో హకీమ్ భాయ్, వజిత్, ఆర్.వెంకటేశ్వర్లు, మధుసూదన్, రెడ్డి, పాండు రంగం తదితరులు పాల్గొన్నారు.

20న జరిగే సమ్మెను జయపదం చేయండి

నవతెలంగాణ-మెదక్ డెస్క్



ఈనెల 20 జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ నారాయణఖేడ్ డివిజన్ కార్యదర్శి నల్లవల్లి రమేష్ కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని ఆశా వర్కర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 20న సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహిస్తున్నామన్నారు. కార్మికులు, కర్షకులు అధిక సంఖ్యలో వచ్చి సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలవస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు జనాబాయి, జ్యోతి, సాయమ్మ, కల్పన, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు..

పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి జిల్లాలో పదోన్నతి పొందిన పీజీహెచ్ ఎంఎస్, ఎస్ఏ (వివిధ సబ్జెక్టులలో), ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులకు రెండు రోజుల ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమాన్ని ఎనిమిది కేంద్రాల్లో ఏర్పాటు చేశామని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ఎస్‌సీఈఆర్‌టీ పరిశీలకులు ప్రొఫెసర్. మంగారెడ్డితో కలిసి ఆయన శిక్షణ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ.. ఈ ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లాలో వివిధ కేటగిరీలో పదోన్నతి పొందిన సుమారు 754 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారన్నారు. తెలుగు, హిందీ సబ్జెక్ట్స్ మాత్రమే ఒకరోజు శిక్షణ ఉంటుందని, మిగతా అన్ని సబ్జెక్ట్స్‌కు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఎంఓ బాలయ్య, మాజీ ఏఎంఓ అనురాధ, వివిధ సబ్జెక్టుల కోఆర్డినేటర్స్, రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

వాహనం ఢీ.. ఒకరు మృతి

-ఇద్దరికి గాయాలు

నవతెలంగాణ-మునిపల్లి


సంగారెడ్డి నుంచి జహీరాబాద్ వైపు అతివేగంగా వచ్చిన వాహనం ముగ్గురు వ్యక్తులను ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని బుదేరా చౌరస్తాలో చోటుచేసుకుంది. అక్కడి స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... బుదేరా గ్రామానికి చెందిన వనంపల్లి రమేష్, గడ్డం నర్సిములు, వారితోపాటు మండలంలోని గొర్రెగట్టు గ్రామానికి చెందిన మరో వ్యక్తి బుదేరా చౌరస్తా నుంచి సంగారెడ్డి వైపు కాలినడకన వెళుతున్న క్రమంలో సంగారెడ్డి వైపు నుంచి జహీరాబాద్ వైపు అతివేగంగా వెళుతున్న ఓ వాహనం వారిని ఢీకొనడంతో తీవ్ర గాయాల పాలయ్యారు. ఈ ఘటనలో వనంపల్లి రమేష్ (48) మృతి చెందగా, మరో ఇద్దరికి గాయాలు అవ్వగా వారిని చికిత్స నిమిత్తం సదాశివపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఇంకా రోడ్డు ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

తిరుమల పేపర్ మిల్లులో అగ్నిప్రమాదం

-సుమారు మూడు గంటల పాటు భారీగా ఏగీసి పడిన మంటలు

-అదుపులోకి తీసుకువచ్చిన అగ్నిమాపక సిబ్బంది


నవతెలంగాణ-గుమ్మడిదల



మండల పరిధిలోని మంబాపూర్ పంచాయతీ పరిసర ప్రాంతంలో ఉన్నటువంటి తిరుమల ఆయిల్కేం ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ (పేపర్ డివిజన్) పరిశ్రమలో గురువారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలపిన వివరాలు... షార్ట్ సర్క్యూట్ కారణంగా పరిశ్రమలోని పేపర్ మెటీరియల్ గోదాంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి, మూడు గంటల పాటు మంటలు ఎగిసిపడ్డాయన్నారు. విషయాన్ని తెలుసుకున్న అగ్నిమాప సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని స్థానికుల సహాయంతో నీటి ట్యాంకర్ల ద్వారా మంటలను అదుపులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. అగ్నిమాపక కేంద్రం లేకపోవడంతో ప్రమాదల తీవ్రత పెరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పరిశ్రమ భద్రతాపరమైన ప్రమాణాలు పాటించకపోవడంతోనే అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. పరిశ్రమలో అగ్ని ప్రమాదం వల్ల భారీగానే నష్టం వాటిల్లినట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలుస్తుంది ఇట్టి విషయమై పరిశ్రమ యాజమాన్యం ఇప్పటివరకు ఎంత నష్టం జరిగిందో తెలియజేయాలేదు పనిచేస్తున్న కార్మికులకు మాత్రం ఎవరికి కూడా ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోలేదని కార్మికులు తెలిపారు.

ఎల్ ఓసీ చెక్కు అందజేత

నవతెలంగాణ-కొండాపూర్



మండలంలో రూ.12లక్షల 500ల విలువ గల ఎల్‌ఓసీ చెక్కులను 23మంది లబ్ధిదారులకు పంపిణీ చేశామని సంగారెడ్డి ఆత్మ కమిటీ చైర్మెన్ వై.ప్రభు తెలిపారు. లబ్ధిదారుల గృహానికి వెళ్లి చెక్కును అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్ మర్రి ప్రదీప్, కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జి.నర్సింలు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్, మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి, నర్సింలు, మాజీ ఎంపీటీసీ కిషన్ నాయక్, డైరెక్టర్ సోమ్లా, గోపాల్, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

పీర్లా చెరువు కట్ట రోడ్డు పనులు ప్రారంభం

-మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్

నవతెలంగాణ-జిన్నారం



జిన్నారం మండల పరిధిలోని వావిలాల పీర్ల చెరువు కట్ట రోడ్డు పనులు రూ.కోటి 80 లక్షల వ్యయంతో చేపడుతున్నట్లు జిన్నారం మండల పరిషత్ మాజీ అధ్యక్షులు దమ్మ గౌని రవీందర్ గౌడ్ తెలిపారు. ప్రస్తుతం చెరువు కట్టకు సంబంధించిన రోడ్డు కటింగ్ పనులు గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం నిధులు కేటాయించడంతో దాదాపు రెండు నెలల కాలంలో పనులను వీలైనంత వేగంగా పూర్తి చేస్తామన్నారు. చెరువుకట్టపై బీటీ రోడ్డు పూర్తయితే జిన్నారం జంగంపేట వావిలాలతో పాటు అనేక సమీప గ్రామాల ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక ప్రజాసంక్షేమ శ్రేయోదాయకమైన అభివృద్ధి పనులు జరుగుతుండడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య ఆశయాలు సాధిద్దాం..

నవతెలంగాణ-మెదక్ డెస్క్




దొడ్డి కొమరయ్య ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలని డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. నారాయణఖేడ్ పట్టణంలో జూకల్ శివారులో గురువారం దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం వీరోచితంగా పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. ఆ మహనీయునికి ఆయన అడుగు జడలో నడవాలని యువత కు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సిములు, మల్గొండ, పరుశరామ్ రాథోడ్, అనిల్, బి రాజు, రవీందర్, బీమ్మన్న, నావనాథ్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలకు వేదికైన జోగిపేట

- సీతారాం ఏచూరి నగర్ కాలనీలో మహాసభలు
- నేడు మహాసభలు ప్రారంభం

నవతెలంగాణ-జోగిపేట




సంగారెడ్డి జిల్లా ఎస్ఎఫ్ఐ 7వ మహాసభలకు జోగిపేట పట్టణం వేదిక అయింది. నేడు జోగిపేట పట్టణంలో ఎస్ఎఫ్ఐ వాలంటీర్లు మహాసభలకు సంబంధించిన ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. మహాసభలు జరిగే (శ్రీరామ ఫంక్షన్ హాల్) ప్రాంగణానికి కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్ కాలనీగా నామకరణం చేశారు. మహాసభలకు సంగారెడ్డి జిల్లాలోని ఆయా మండలాల నుంచి 100 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. గతంలో 6వ మహాసభలను సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగాయి. ఈసారి మహాసభలను జోగిపేట ప్రాంతంలో నిర్వహించేందుకు జిల్లా ఎస్ఎఫ్ఐ బృందం నిర్ణయం తీసుకుంది. ఆ దిశగా ఎస్ఎఫ్ఐ మహాసభలకు జోగిపేట వేదిక అయింది. మహాసభల సందర్భంగా జోగిపేట పట్టణంలో ఎస్ఎఫ్ఐ జెండాలను ఏర్పాటు చేశారు. మహాసభల సందర్భంగా బహిరంగ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఎస్ఎఫ్ఐ విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తూ విద్యార్థులకు బాసటగా నిలుస్తుంది. జిల్లాలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనేక విద్యారంగ సమస్యలపై ప్రభుత్వానికి దీటుగా పోరాటాలు నిర్వహించింది. స్కాలర్షిప్, ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిల కోసం విద్యార్థులతో కలిసి జిల్లా వ్యాప్తంగా అనేక ఆందోళన కార్యక్రమాలను చేపట్టారు. సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యల పైన ఎస్ఎఫ్ఐ గళాన్ని వినిపించారు. ఫలితంగా ప్రభుత్వం మెస్ చార్జీలను పెంచింది. జోగి పేట పట్టణంలోని కాలేజీ హాస్టల్ లో నీటి సమస్యతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఎస్ఎఫ్ఐ పక్షాన ఆందోళన కార్యక్రమాలను చేస్తే అధికారులు స్పందించి నూతనంగా ఒక బోర్ మోటర్ ఏర్పాటుచేసి నీటిని అందించే ప్రయత్నం చేశారు. విద్యార్థినిలపై జరుగుతున్న అఘాయిత్యాలకు నిరసనగా అనేక పోరాటాలను చేశారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటికి పరిష్కార మార్గాలను చూపించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులకు విద్యార్థుల సమస్యలపై ఎప్పటికప్పుడు వినతి పత్రాలు సమర్పిస్తూ సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ నిరంతరం కృషి చేస్తుంది. మహాసభల్లో జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి భవిష్యత్తు కార్యక్రమాలను రూపొందించేందుకు ఈ వేదికను ఉపయోగించుకోనుంది. మహాసభలకు ముఖ్య అతిథులుగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజినీకాంత్, రాష్ట్ర సహాయ కార్యదర్శి దామని కిరణ్ లు హాజరవుతున్నారు.

మహాసభలకు ఏర్పాట్లు పూర్తి

- ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్,



జోగిపేటలో జరిగే ఎస్ఎఫ్ఐ ఏడో మహాసభల ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్ కాలనీలో మహాసభలు నిర్వహించేందుకు అన్ని సిద్ధం చేసాం. జిల్లా వ్యాప్తంగా వందమంది ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశాము. మహాసభల సందర్భంగా నిర్వహించే బహిరంగ సభలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనేందుకు క్యాంపెనింగ్ చేశాము. రాష్ట్రం నుంచి ముఖ్య అతిథులు హాజరవుతున్నారన్నారు.

అందోల్ జోగిపేట మున్సిపల్ కమిషనర్‌కు అవార్డు



నవతెలంగాణ- జోగిపేట

అందోల్ జోగిపేట పురపాలక సంఘము ఆస్తిపన్ను వసూల్లో 75శాతం పైగా వసూలు చేసినందుకు అందోల్ జోగిపేట మున్సిపల్ కమిషనర్ తిరుపతికి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. గురువారం హైదరాబాద్లో జరిగిన కార్యక్రమంలో పురపాలక శాఖ సంచాలకులు డా.శ్రీదేవి అందజేశారు. ఈసందర్భంగా అందోల్ జోగిపేట పురపాలక సిబ్బందికి అభినందనలు తెలిపారు. పురపాలక సంఘం ఏర్పడినప్పటి నుంచి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పురపాలక సంఘం అభివృద్ధి కొరకు ఎంతో కృషి చేసి ఆస్తిపన్ను వసూలు చేయించి జిల్లాలోనే మొదటి స్థానంలో వచ్చేలా కృషి చేశామని కమిషనర్ తెలిపారు. అవార్డు రావడం పట్ల ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు.

పలు మండలాల్లో జోరు వర్షం





నవతెలంగాణ-జహీరాబాద్, జిన్నారం

జహీరాబాద్ నియోజకవర్గంలోని ఝరాసంఘం, కోహిర్, న్యాల్కల్, జహీరాబాద్ మండలాల్లో మోస్తారుతో పాటు చిరుజల్లు వర్షం గురువారం కురిసింది. గురువారం మధ్యాహ్నం ఒంటిగంట వరకు తీవ్రస్థాయిలో ఎండ ఉన్నప్పటికీ ఒంటి గంట తర్వాత ఒకేసారి వాతావరణంలో పెను మార్పులు చోటు చేసుకొని, ఉరుములు మెరుపులతో వర్షం కురిసింది. వర్షం కురవడం వల్ల పట్టణంతో పాటు వివిధ ప్రాంతాల్లో విద్యుత్ అధికారులు, విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. సాయంత్రం వరకు చిరుజల్లులు కొరయడంతో పట్టణ ప్రజలు ఆనందంతో కేరింతలు వేశారు. **జిన్నారం మండల కేంద్రంలో...** గురువారం జోరుగా వర్షం కురిసింది. మండుతున్న ఎండల్లో ఒకసారిగా వర్షం కురవడంతో వాతావరణం చల్లబడింది. దాదాపు గంటకు పైగా జోరుగా వర్షం పడడంతో రోడ్లన్నీ జలదారలతో నిండిపోయాయి. వర్షానికి ఈదురు గాలి కూడా తోడయ్యింది. ఒక్కసారిగా జోరు వర్షం రావడంతో వాహనదారులు అసౌకర్యానికి గురి అయ్యారు. దీంతో వర్షం జనానికి తీవ్ర ఎండల నుంచి చల్లదనాన్ని ఇచ్చింది.

మంచినీళ్లు లేక అల్లాడుతున్న పట్టణ ప్రజలు

- పట్టించుకోని జిల్లా అధికారులు
- సీపీఐ(ఎం) సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం. యాదగిరి

నవతెలంగాణ-సంగారెడ్డి



జిల్లా కేంద్రమైన సంగారెడ్డి గ్రేడ్ వన్ మున్సిపాలిటీలో తాగడానికి మంచినీళ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్న పేద ప్రజలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపైన పోరాటానికి సిద్ధం కావాలని సీపీఐ(ఎం) సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం యాదగిరి అన్నారు. గురువారం స్థానిక సుందరయ్య భవన్లో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో తాగడానికి మంచినీళ్లు కూడా సరపర చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నారన్నారు. కానీ మున్సిపల్ అధికారులు మాత్రం ఇంటింటికి తిరిగి నల్ల బిల్లు వసూళ్లు చేస్తున్నారే తప్ప రోజువారి నీళ్లు మాత్రం రావడం లేదని మండిపడ్డారు. పట్టణంలో గత నాలుగు రోజుల నుంచి కొన్ని వార్డుల్లో మంచినీళ్లు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి సంగారెడ్డి ప్రజలకు తాగడానికి మంచినీళ్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రభుత్వం పైన పోరాటం చేయాల్సిన సమయం వస్తుందని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు శ్రీనివాస్, బాలరాజు, మహేష్, శోభా, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌ల వేతనం, కూలీల బకాయిలు వెంటనే చెల్లించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. నర్సింహులు
- కలెక్టర్ ఏవో పరమేష్‌కి వినతి

నవతెలంగాణ-సంగారెడ్డి



ఫీల్డ్ అసిస్టెంట్ లకు 3 నెలల వేతనం, ఉపాధి హామీ కూలీలకు 2 నెలల బకాయిలు వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం నర్సింహులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవో పరమేశ్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గత 15 రోజులుగా ఉపాధి హామీ పని ప్రదేశాలను పర్యటించి పరిశీలించామన్నారు. పర్యటన బృందం దృష్టికి ఉపాధి హామీలో అనేక సమస్యలు వచ్చాయని చట్టం కల్పించిన సౌకర్యాలు లేక కూలీలు అనేక ఇబ్బందులతో పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ లకు 3 నెలల వేతనాలు, ఉపాధి హామీ కూలీల 2 నెలల పని బకాయిలు పడటంతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. డుబ్బులు లేక అప్పులు తెచ్చి కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు . ప్రతి కూలీకి పనిముట్లు ఇవ్వాలని, పని ప్రదేశంలో మంచినీళ్ళు, టెంట్లు, మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఉంచాలని, సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని అన్నారు. ఏడాదిలో 200 రోజులు పనులు కల్పించి, రోజు కూలీ 600 ఇవ్వాలన్నారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం వెంటనే రద్దు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి 15 రోజులకు ఒకసారి కూలీ డబ్బులు ఇవ్వాలని, అధికార యంత్రాంగం చొరవ చూపాలని,లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దాసు, ఎల్లన్న, సమీర్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

చిట్ ఫండ్‌ల పేరుతో మోసాలు

నవతెలంగాణ-మనూర్

చిట్ ఫండ్‌ల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని మండల పరిధిలో ఉన్న భాగ్య శ్రీ చిట్ ఫండ్‌పై చిట్టి బాధితులు ఆరోపిస్తున్నారు. గురువారం వారు మాటాడుతూ.. గతంలో కనుక దుర్గ చిట్ ఫండ్ మోసం చేస్తే, ఇప్పుడు చిట్ ఫండ్ డబ్బులు కట్టుకునేటప్పుడు మాయమాటలు చెప్పుతూ.. నెలకు కొంత డబ్బులు చెల్లిస్తే సరిపోతుంది మీకు అవసరం ఉన్నప్పుడు ఎక్కువ డబ్బులు వస్తాయని చెప్పి తరువాత కొత్త అవి ఇవి కావాలని నెలల కొద్ది డబ్బులు ఇవ్వరన్నారు. ఎక్కువగా అడుగుతే నీన్ను రద్దు చేస్తున్నామని చెప్పి కట్టిన మొత్తం డబ్బుల నుంచి 50శాతం కట్ చేసి ఇస్తున్నారన్నారు. వారు కట్టుకున్న డబ్బులకు వడ్డీతో సహా చెల్లించాలి. తీసుకొనే టప్పుడు కూడా సభ్యులు వడ్డీ కట్టాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిట్టి నడుపుతున్న వారికీ ఒక న్యాయం కట్టేవారికి ఒక న్యాయమని ఆందోళన చెందుతున్నారు. చిట్టి లేపినవారికి నెలల కొద్దిగా డబ్బులు ఇవ్వరు వారు వసూలు చేయడానికి సభ్యులకు భయ పెట్టి లేని పోని చట్టాలను అమలు చేస్తూ చిట్టి సభ్యులకు ఫోన్ ద్వారా బేదారింపులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఈ మోసాలకు నిలయంగా జహీరాబాద్‌లో ఆఫీస్ పెట్టి మారుమూల గ్రామాల్లో ఎజంట్ల ద్వారా చిట్టీలో సభ్యులుగా చేర్పిస్తున్నారన్నారు. చిట్ ఫండ్‌లపై చర్యలు తీసుకొని వారి అరాచకాలను అరికట్టాలని కోరుచున్నారు.

నేటి సమాజంలో ఆత్మ రక్షణ విద్య ఎంతో అవసరం

నవతెలంగాణ-జోగిపేట



నేటి సమాజంలో అమ్మాయిలకు ఆత్మరక్షణ విద్య ఎంతో అవసరమని పాఠశాలల్లో కేటాయించిన ఈ కార్యక్ర`మాన్ని ప్రతి ఒక్కరు వినియో గించుకొని ముందుకు రావాలని ఆందోల్ టీఎస్ డబ్ల్యూఆర్ఈఎస్ వైస్ ప్రిన్సిపల్ భవాని అన్నారు. గురువారం టీఎస్ డబ్ల్యూఆర్ఈఎస్ ఆవరణలో వారియర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ పోచయ్య ఆధ్వర్యంలో సుమారు 150 మంది విద్యార్థినీలకు ప్రత్యేక బెల్ట్ ఎగ్జామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినిలు ప్రత్యేక ప్రతిభను కనబరిచి బెల్టులు, సర్టిఫికెట్లు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత రెండు నెలలుగా పాఠశాల ఆవరణలో మార్షల్ ఆర్ట్స్ సెల్ఫ్ డిఫెన్స్ పాఠశాలలు నేర్పించడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. ఎగ్జామ్‌లో విద్యార్థులు చేసిన మార్షల్ ఆర్ట్స్ విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాస్టర్లు మురళి, షాదుల్లా, పాల్గొన్నారు.

హరీశ్‌రావును కలిసిన ఆదర్శరెడ్డి దంపతులు



నవతెలంగాణ-రామచంద్రాపురం:: మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును హైదరాబాదులోని ఆయన నివాసంలో గురువారం పటాన్చెరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్‌రెడ్డి, ఆయన సతీమణి భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇటీవల పటాన్చెరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్‌గా ఆదర్శ్‌రెడ్డి ని నియమించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలని హరీశ్‌రావు సూచించినట్లు తెలిపారు. తన మీద నమ్మకంతో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియ మించినందుకు మాజీ సీఎం కేసీఆర్, ఆదర్శ్ రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు, తెలియజేశారు. అందరినీ కలుపుకొని పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE CUM SPL. MOBILE COURT AT SANGAREDDY

O.S.NO. 136 OF 2025

Between:

Panyala Prabhakar & others. ...Plaintiffs.

And

The Government of Telangana State, Rep. by Tahsildar, Sangareddy & others. ... Defendant.

NOTICE

To

1. The Government of Telangana State, Rep. by Tahsildar, Kandi Mandal, At Kandi (V & M), Sangareddy Dist.

2. To whomsoever Concern

Take notice that the Plaintiffs herein have filed Suit for Declaration, declaring the Plaintiffs as Legal Heirs of Late Sri P. Mallappa and P. Manemma. The said case is posted for your appearance on 22-04-2025 before the above said court on the said date at 10.30 a.m. for your appearance.

Hence, I hereby warn you to appear before the above said court on 22-04-2025 either in person or through advocate thoroughly instructed by you otherwise the matter will be heard and determined setting you as exparte in your absence.

(BY ORDER OF THE COURT)

CH. BASWARAJ,

Advocate, Sangareddy.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY

O.S.NO. 730 OF 2024

Between:

Seri Riyazuddin & others. ...Plaintiffs.

And

Smt. Hussain Bee & others. ... Defendants.

NOTICE

To

P. Saikumar S/o. Mogulaiah Aged about 54 years, Occ: Business, R/o. H.No. 1-34, Kammampally (V), Munipally (M), Sangareddy District. - 502345.

(D-2)

Take notice that the Plaintiff herein has filed suit for Suit for declaration and consequential relief of Perpetual Injunction in respect of agricultural land Sy.No. 211 (Old), corresponding to Sy.No. 211/1/1/1, and Sy. No. 211/1/1/2, totally Ext. Ac. 1.12 gts., in and out of Ac.2.05 gts, situated at Machireddypally (V), Sadasivapet (M), Sangareddy Dist., and Cancellation of Regd. Sale Deed vide Doct. No. 2437 of 2023, dated 25-06-2023 and Doct. No. 2438 of 2023, dated 25-06-2023 and for corrections of revenue entries, against you. The said case is posted for your appearance on 15-04-2025 before the said court on the said date at 10.30 a.m. for your appearance.

Hence, I hereby warn you to appear before the above said court on 15-04-2025 either in person or through advocate thoroughly instructed by you otherwise the matter will be heard and determined setting you as exparte in your absence.

(BY ORDER OF THE COURT)

CH. BASWARAJ,

Advocate, Sangareddy

IN THE COUNT OF THE SENIOR CIVIL JUDGE AT CHINCHOLI

OS No. 74/2024

Jadav Sangram S/o Late. Jadav Cheniya, aged 67 years, Occupation: Agriculture R/o MIG 4021 BHEL MIG Phase 2 Vidyut Nagar Ramachandrapuram Mandal Ramachandrapuram Dist. Medak (T.S) ...Plaintiff

-V/s-

Suresh S/o Sangram Jadav, aged 46 years, Occupation: Agriculture R/o Plot No. 56, MN Reddy Western Countary near Govt. School Patighanpur, Patancheru Mandal Dist. Sangaredyy (T.S) ...defendant

To,

Suresh S/o Sangram Jadav, aged 46 years, Occupation: Agriculture R/o Plot No. 56, MN Reddy Western Countary near Govt. School Patighanpur, Patancheru Mandal Dist. Sangaredyy (T.S)

Whereas the above named plaintiff has instituted against the defendant for suit for declaration of ownership and perpetual injunction against the defendant That the summons/notices and RPAD were issued returned of Defendant un served as you are intentionally avoiding to receive the same. Hence you are hereby directed to appear in this court in person or by pleader duly instructed to answer all materials questions, relating to the case or accompanied by some person able to answer in the above matter on 21/04/2025 at 11.00 AM failing which the matter will be determined according to law.

Take notice that in default of your appearance on the day mentioned above the case will heard and decided in your absence.

Given under my hand and the seal of this court the 25th day of March 2025

// By order of the Court //

Chief Ministerial Officer Senior Civil Judge Court
Chincholi - 585307B.
Sudarshan Advocate Chincholi

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY

O.S.NO. 461 OF 2021

Between :

I. Eashwaraiah ... Plaintiff

AND

M/s. S.V.S.S Construction and developers & others ... Defendants

To

M/s.S.V.S.S.Constructions & Developers. (Under registered a partnership Act), Represented by its Partners

1. Sri. T. Shanker S/o. Sri. T. Veerasvamy, Aged about 43 years, Occ: Business, R/o. H.No. 6-116/6/6, Jawaharlal Nagar Colony, Ameenpur Village & Mandal Sangareddy District.

2. V. Harish Kumar, S/o. V. Satyanarayana, aged about 30 years, Occ: Business, R/o. H.No. 607/B, BHEL Township, Ramachandrapuram, Sangareddy District.

3. P. Sudarshan, S/o. P. Veeraiah, aged abou 50 years, Occ: Business, R/o. H.No. 14-3/21, Sri Ram Nagar Colony, Patancheru Town & Mandal, Sangareddy District.

NOTICE

Take notice that my client I. Eashwaraiah filed the above Suit against you before the Hon'ble II Addl. Junior Civil Judge At Sangareddy. The above case is posted on 17-04-2025 for your appearance. On that day you may appear before Hon'ble II Addl. Junior Civil Judge At Sangareddy, by 10.30 A.M. either in person or through advocate failing which the case will be decided in your absence.

// BY ORDER OF THE COURT//

K. NAGA BHASKER ,
J.MADHAVI,
ADVOCATES
SANGAREDDY
Cell: 7093056659

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY

I.A. No. 110 of 2021

IN

O.S.NO. 461 OF 2021

Between :

I. Eashwaraiah ... Petitioner/Plaintiff

AND

M/s. S.V.S.S Construction and developers & others ... Respondents/Defendants

To

M/s.S.V.S.S.Constructions & Developers. (Under registered a partnership Act), Represented by its Partners

1. Sri. T. Shanker S/o. Sri. T. Veerasvamy, Aged about 43 years, Occ: Business, R/o. H.No. 6-116/6/6, Jawaharlal Nagar Colony, Ameenpur Village & Mandal, Sangareddy District.

2. V. Harish Kumar, S/o. V. Satyanarayana, aged about 30 years, Occ: Business, R/o. H.No. 607/B, BHEL Township, Ramachandrapuram, Sangareddy District.

3. P. Sudarshan, S/o. P. Veeraiah, aged abou 50 years, Occ: Business, R/o. H.No. 14-3/21, Sri Ram Nagar Colony, Patancheru Town & Mandal, Sangareddy District.

NOTICE

Take notice that my client I. Eashwaraiah filed the above Suit against you before the Hon'ble II Addl. Junior Civil Judge At Sangareddy. The above case is posted on 17-04-2025 for your appearance. On that day you may appear before Hon'ble II Addl. Junior Civil Judge At Sangareddy, by 10.30 A.M. either in person or through advocate failing which the case will be decided in your absence.

// BY ORDER OF THE COURT//

K. NAGA BHASKER ,
J.MADHAVI,
ADVOCATES - SANGAREDDY
Cell: 7093056659

IN THE COURT OF THE SPECIAL JUDICIAL MAGISTRATE OF I CLASS FOR TRAIL OF CASES UNDER TELANGANA PROHOBITION AND EXCISE ACT CUM III ADDITIONAL JUNIOR CIVIL JUDGE, AT: SANGAREDDY

O.S.No. 1297 OF 2022

Between;

Smt. M. Sandhya Rani ...Plaintiff

AND

B. Narsimulu & Others ...Defendants

Smt. P. Swaroopa Rani & another ...Defendants Nos. 7 & 8

Smt. Goda Navitha ...Proposed Defendant No. 9

To,

1 Smt. Patlolla Swaroopa Rani, W/o. Patlolla Srishilam Reddy, Aged about 46 years, Occ: Housewife, R/o. H.No. 4-8-85/7/1/B, Manjeera Nagar, Sanga Reddy Town and District-502001.

2. Vajanala Vishwas Vignapan Kumar, S/o. Vajanala Papaiah, Aged about 41 years, Occ: Farmer, R/o. H.No. 2-37, Bhootkur, Valpally, Sanga Reddy District-502 269.

Please take notice that the above named Plaintiff filed the above suit for partition and separate possession in respect of the suit schedule property and the same is pending before this Court. While pending the above suit, you Nos. 1 & 2 were impleaded as Defendant Nos. 7 & 8 in this case and the matter is posted to **23.04.2025 at 10.30 AM** for your appearance and counter, if any.

Hence, you are hereby required to appear before this Hon'ble Court on **23-04-2025** either in person or thorugh an Advocate, duly instructed by you, failing which the matter will be decided by setting both of you exparte.

//BY ORDER OF THE COURT//

M/s. T. PARIPURNA CHARY,
Advocate,
H.No. 6-337, Plot No. 16,
Beside Janapriya Apartments,
Old Balaji Nagar, Meerpet,
Hyderabad.

గొంతెండుతున్నా మా గోస పట్టదా..?



- గిరిజనులు అంటే గింత అలుసా

నవతెలంగాణ-టేక్మాల్

గిరిజనులు అంటే గింత అలుసా, మా ప్రాణాలు పోయినా పట్టించుకోరా అని అధికారుల తీరును ఆ గిరిజనులు దుయ్య బట్టారు. మండల పరిధిలోని చెరువు ముందరి తండా గతంలోని గ్రామపంచాయతీగా ఏర్పడింది. గతంలో మిషన్ భగీరథ నీళ్ల తాండాకు ట్యాంక్‌పైకి ఎక్కేవి అని, ప్రస్తుతము నీరు రాక గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సింగిల్ ఫేస్ మోటర్లు పాడవడంతో వాటిని రిపేర్ చేసేవారు లేక, సంవత్సర కాలముగా వృధాగా పడి ఉన్నాయన్నారు. అప్పటినుంచి తాము వ్యవసాయ బోరు బావుల నుంచి నీటిని తీసుకొని వస్తున్నామన్నారు. ఈ విషయంపై పలుమార్లు పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకు వెళ్లినప్పటికిని ఇన్చార్జి కావడంతో మా గోస పట్టించుకోవడం లేదన్నారు. ఉదయం లేవగానే బోరు బావుల వద్దకు బిందెలు కుండలు తీసుకొని పరుగు పెట్టి నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. వంట చేసుకోవడానికి నీటిని శుద్ధి చేసుకోవడం లేదని వారు ఆవేదాన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పట్టించుకోని తమకు తాగునీటి ఇబ్బందులు తీర్చాలని కోరుతున్నారు.

ఇస్రోలో ఉద్యోగం పొందిన కే.వెంకటాపూర్ వాసి

నవతెలంగాణ-నిజాంపేట



మనిషి ఆర్థికంగా ఎదగాలంటే చదువే ఏకైక మార్గమని ఎంచుకొని నిరంతరం చదువుపై ధ్యాస పెట్టి అహర్నిశలు కష్టపడి చదివి ఇస్రోలో ఉద్యోగం సంపాదించిన మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధిలోని కే.వెంకటాపూర్ గ్రామానికి చెందిన వంశీకృష్ణ. ఎంజీఐటీలో ట్రిబుల్ ఈఈఈ చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగి మెదక్ జిల్లాకే గర్వకారణంగా నిలిచారు. అతని పెదనాన్న కొడుకు కొత్తపల్లి స్వామి తెలిపిన వివరాల ప్రకారం తండ్రి సురేష్, తల్లి రాజమణి వ్యవసాయం చేసుకుంటూ తల్లి బీడీలు చేసుకుంటూ ఏకైక కొడుకును మంచిగా పట్టుదలతో కష్టపడి చదివించారు. బీటెక్ ఎంజీఐటీలో ట్రిబుల్ ఈఈఈ చదివి కర్ణాటక రాష్ట్రంలో ఇస్రోలో ఉద్యోగం సంపాదించాడు. ఇస్రో ఉద్యోగం సాధించిన అతనిని పలువురు అభినందించారు.

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవగాహన

- మండల ఎంపీడీఓ రాజిరెడ్డి

నవతెలంగాణ-నిజాంపేట



ప్రజలు ఇందిరమ్మ ఇండ్లపై అధిక డబ్బు వెక్షించి అప్పుల పాలు కావద్దని మండల ఎంపీడీఓ రాజీరెడ్డి అన్నారు. ఈ మేరకు మండలం నందగోకుల్ గ్రామంలో ఇండ్ల లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజలు ఇండ్లకు అధిక డబ్బు పెట్టి అప్పులపాలు కావద్దని ప్రభుత్వం నిర్ణయించిన డబ్బులతో ఇండ్లను నిర్మించుకోవలన్నారు. ఈ కార్యక్రమం ఏపీఓ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి భాగ్యలక్ష్మి, గ్రామస్తులు, పిట్ల నర్సయ్య, భూపతి రెడ్డి, ఏనుగంటి పోచయ్య మమ్మద్ షాయదా, మ్యాదరి రజిత తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దామోదర్ రాజనర్సింహాకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-శివ్వంపేట



మండలంలోని పిల్లుట్ల గ్రామంలో పలు అభివృద్ధి పనులకు, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అనేక ప్రథకలను మంజూరు చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహాకు గ్రామస్తుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ గ్రామ యువ నాయకులు బుర్ర మురళీ గౌడ్, బొమ్మరాల శంకర్ అన్నారు. గ్రామానికి చెందిన మ్యాదరి లక్ష్మీనారాయణ గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం గ్రామ నాయకుల ద్వారా ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోగా జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో ప్రభుత్వం నుంచి మంజూరు అయిన రూ.60 వేల చెక్కును గురువారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామకమిటీ అధ్యక్షులు రాఘవరెడ్డి, మురళీ గౌడ్, బొమ్మిరాల శంకర్, పెద్దపులి సతీష్, దినేష్ రెడ్డి, సంద్ర లక్ష్మయ్య పాల్గొన్నారు.

ప్రజాపాలనలో ముందస్తు అరెస్టులు

- చలో హెచ్‌సీయూ కార్యక్రమంకి తరలిన విద్యార్థి నాయకులు

నవతెలంగాణ-నిజాంపేట



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడేందుకు పోరాడుతున్న విద్యార్థులను ముందస్తుగా అరెస్టు చేయడం దుర్మార్గమని, ఏబీవీపీ విద్యార్థి నాయకుడు బండార్ ప్రశాంత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి హక్కులపై దాడి చేయడమేనన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి యువత ఏకమై ప్రభుత్వంపై ప్రతిఘటన చేయడం తప్పదు అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

విద్యార్థుల ఫలితాలు ఆన్లైన్ రికార్డు చేయాలి

- జిల్లా విద్యాధికారి రాధా కిషన్

నవతెలంగాణ-చేగుంట



విద్యార్థుల పరీక్షల ఫలితాలను ఆన్లైన్‌లో రికార్డు చేయాలని జిల్లా విద్యాధికారి రాధా కిషన్ పేర్కొన్నారు. మండలంలోని వడియారం ప్రాథమిక పాఠశాలను గురువారం అకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. విద్యార్థులను చదవడం, రాయడం, గణితంలో చతుర్విధ ప్రక్రియలను గమనించి పలు సూచనలు చేశారు. ఎఫ్.యల్.ఎన్ తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న మూల్యాంకన ఫలితాలను ఆన్లైన్లో రికార్డు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు ప్రియదర్శిని, ఉపాధ్యాయులు వసంత, సంతోషిమాత పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-పాపన్నపేట



కుటుంబ కలహాలతో యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని నార్సింగి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు. నార్సింగి గ్రామానికి చెందిన మంగలి సత్తయ్యకి ఇద్దరు కుమారులు ఉన్నారు. గత కొన్ని రోజులుగా భార్య భర్తల మధ్య సంసార విషయంలో గొడవలు చోటు చేసుకుంటున్నాయి. ఇంట్లో గొడవలతో మనస్తాపం చెందిన మంగలి నరేష్ కుమార్(26) బుధవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కాసేపటికి గమనించిన స్థానికులు కుటుంబీకులకు సమాచారం అందించడంతో వారు తలుపులు తీసి చూడగా ఉరి వేసుకుని కనిపించాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

మాసాయిపేటలో సన్నబియ్యం పంపిణీ

నవతెలంగాణ-వెల్దుర్తి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం కార్యక్రమాన్ని గురువారం మాసాయిపేట్ మండల కేంద్రంలో ఆర్డిఓ జయచంద్ర రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచి నాగరాజ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు కడుపునిండా భోజనం అందించే సంకల్పంతో సన్న బియ్యం అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి వివిధ రకాల సంక్షేమ పథకాల ద్వారా అందరి ఆదుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు. 77



పెన్షన్ కోసం ఎదురుచూపులు

నవతెలంగాణ-టేక్మాల్



పెన్షన్ వస్తేనే పూట గడుస్తుందని, ఇంట్లో మర్యాద దక్కుతుందని, గర్వంగా చెప్పుకునే వృద్ధాప్య పింఛన్ లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారు. మండల పరిధిలోని సూరంపల్లి గ్రామపంచాయతీ ఆవరణంలో వృద్ధాప్య పెన్షన్ కోసం ఇచ్చే అధికారి రాకను ఎదురుచూస్తూ, తమకు పెన్షన్ ఇస్తారు అనే ఆనందంలో అధికారి కోసం ఎదురుచూస్తున్నారు. గురువారం12:00 అయిన అధికారి రాకపోవడంతో నిరాశతో వెళుతున్నారు. సకాలంలో వృద్ధులకు పెన్షన్ అందేలా అధికారులు చర్య తీసుకోవాలని కోరుతున్నారు.

జాన్ ఫౌండేషన్ ప్రైవేట్ పాఠశాల ప్రారంభోత్సవం

- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి
- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

నవతెలంగాణ-వెల్దుర్తి



రామంతాపూర్ పరిసరాల్లో జాతీయ రహదారి పక్కన జాన్ ఫౌండేషన్ ప్రైవేట్ పాఠశాల నిర్మాణం పూర్తి కావడంతో గురువారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డితో ప్రారంభోత్సవం చేశారు. అనంతరం వారు మాట్లాడారు. అన్ని దానాల కన్నా విద్యాదానం మిన్న అని, వైద్య విద్యకు సేవ చేసే భాగ్యం దక్కడం అదృష్టంగా భావించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలో నిరుపేద విద్యార్థులకు 25శాతం అవకాశం కల్పించి మంచి విద్యను అందించి ఉన్నత వర్గాలతో పాటు తలెత్తుకొని తిరిగే విధంగా తీర్చిదిద్దడానికి సంస్థ ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, అధికారులు ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పేదవారి ఇంటిలో రోజు పండగే

- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు
- సన్నబియ్యం పంపిణీ పథకాన్ని వినియోగించుకోవాలి
- కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-పాపన్నపేట

పేదవారి ఇంటిలో రోజు సన్న బియ్యం తినడం ద్వారా పండుగ అని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మండలం కేంద్రాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ మండలానికి సంబంధించిన 45 రేషన్ షాపుల గాను, 15,556 రేషన్ కార్డులు ఉన్నయని. దీని ద్వారా 50 వేల 102 కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేశామన్నారు. ఈ పథకం నిరుపేదలకు ఒక వరమ్మన్నారు. ఈ గడ్డ మీద నుంచి ప్రారంభించిన పథకాన్ని పౌర సరఫరాల శాఖ ద్వారా పకడ్బందీగా అమలు చేసి పేదవారికి అండగా ఉంటాన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లబ్ధిదారులు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని వినియోగించుకోవాలన్నారు. సన్న బియ్యంతో పాటు ప్రభుత్వం అందిస్తోన్న అన్ని సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపయోగించుకొని, అభివృద్ధి సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి రమాదేవి, జిల్లా పౌరసరఫరాల అధికారి సురేష్ రెడ్డి, నాయకులు ప్రభాకర్ రెడ్డి, ఆకుల శ్రీనివాస్, నరేందర్ గౌడ్, శ్రీకాంత్ అప్ప, ప్రతినిధులు పాల్గొన్నారు.

హెచ్‌సీయూ విద్యార్థి సంఘ నాయకులను వెంటనే విడుదల చేయాలి

- భూముల వేలం పాటను ఆపాలి
- సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు



నవతెలంగాణ-నర్సాపూర్

హెచ్‌సీయూ భూములు రక్షణ కోసం ఛలో హైదరాబాద్‌కు విద్యార్థి సంఘాలు పిలుపునించాయి. ఆ కార్యక్రమానికి వెళ్లకుండా గురువారం నర్సాపూర్ పోలీస్‌లు సీపీఐ(ఎం) నాయకులను ముందస్తుగా అక్రమ అరెస్టులు చేశారు. ఈ సందర్బంగా సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూములను వేలం పాట వేసి, ప్రైవేట్ సంస్థలకు అప్పగించడాన్ని సీపీఐ(ఎం) తీవ్రంగా వ్యతిరేకి స్తుందన్నారు. మాది ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెబుతున్న కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు విద్యార్థి సంఘాలు పిలుపు చేపడితే సీపీఐ(ఎం) నాయకులను, విద్యార్థి సంఘ నాయకులను అక్రమంగా అరెస్టు చేయించి జైల్లో పెడుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం యూనివర్సిటీ భూములను లాక్కోవడం దారుణమన్నారు. భావితరాలకు కాపాడాల్సిన ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తూ యూనివర్సిటీ అభివృద్ధికి గండి కొడుతుందన్నారు. యూనివర్సిటీ భూములను కాపాడాలని విద్యార్థులు చేస్తున్న పోరాటం న్యాయమైందన్నారు. యూనివర్సిటీ విద్యార్థులకు సీపీఐ(ఎం) పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

బాలికల హక్కులను కాపాడాలి

నవతెలంగాణ-టేక్మాల్



బాలికల హక్కులను కాపాడడం మన అందరి బాధ్యత అని మెదక్ జిల్లా చైల్డ్ డెవలప్మెంట్ కో-ఆర్డినేటర్ నాగమణి అన్నారు. గురువారం టేక్మాల్ మండలంలో ఉపాధి హామీ పనులు జరుగుచున్న ప్రాంతానికి వెళ్లి ఆమె రైతులను, మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. సృష్టికి మూలాధారం స్త్రీ అని అలాంటి స్త్రీని అవహేళన చేస్తూ అడుగడుగునా అవమానపరుస్తున్నారన్నారు. మహిళలు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా ముందుకు నడిచిన నాడే ఆ దేశం అభివృద్ధి చెందుతుందని ఆమె చెప్పారు. కానీ స్త్రీ బయటకు వచ్చినప్పట "నుంచి ఆమెపై అనవసరమైన కామెంట్స్ చేస్తున్నారన్నారు. ప్రతి స్త్రీని గౌరవించిన నాడే దేశం బాగు పడుతుందన్నారు. ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఎదిరించకపోతే భవిష్యత్తులో స్త్రీ అనే పదాన్ని మ్యూజియంలో పుస్తకాలలో చూడాల్సి ఉంటుందన్నారు. ఆడ పిల్లలను తప్పకుండ చదివించాలని, బాల్యవివాహాలు జరగకుండా ఆపాలని ఉన్నత చదువులు చదివి ఒక మంచి స్థానంలో నిలబడి అందరికి ఆదర్శంగా ఉండే విధంగా ప్రోత్సహించాలని చెప్పారు. మద్యం త్రాగే అలవాట్లను దరి చేరకుండా నేటి యువతను కాపాడాలన్నారు. చెడు దారిలో పోతూ కొందరు యువకులు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలియజేశారు. అలాగే ఉపాధి హామీ ఏపిఓ పౌల్ కూలీల కొలతల పని విషయాలపై కూలీలకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఫ్ ఏ రాములు, కూలీలు పాల్గొన్నారు.

పేదలకు సన్న బియ్యం చారిత్రాత్మక నిర్ణయం

- అర్హులందరికీ సంక్షేమ పథకాలు
- నర్సాపూర్ నియోజకవర్గ ఇంచ్చార్జి ఆవుల రాజిరెడ్డి

నవతెలంగాణ-వెల్దుర్తి



పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తుంది కేవలం తెలంగాణ రాష్ట్రమేనని ఈ నిర్ణయం చారిత్రాత్మకమని కాంగ్రెస్ పీసీసీ కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. మండల పరిధి ఉప్పులిగాపూర్ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గురువారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అంజనేయులు గౌడ్ జిల్లా గ్రంథాలయ చైర్మెన్ సుహాసిని రెడ్డిలతో కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల కోసం అనేక మహత్తరమైన పథకాలను ప్రారంభించారని అన్నారు. దారిద్ర రేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్నబియ్యాన్ని సరఫరా చేస్తామన్నారు. ఈ పథకం పేదల గుండెల్లో నిలుస్తుంద న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో అరులైన పేద ప్రజ లందరికీ రేషన్ కార్డుతో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూ రు వచ్చేస్తుందని తెలిపారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి, మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి

నవతెలంగాణ-వెల్దుర్తి



మాసాపేట మండల కేంద్రంలో మజీద్‌కు వెళ్లే దారికి రూ.5 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాగరాజు, బీఆర్ఎస్ నాయకులు, పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ రాధికలతో కలిసి కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి తాండాలోనూ సీసీ రోడ్లు వేసిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రూ.158 కోట్ల నిధులు మంజూరు చేయించి ప్రతి గ్రామంలో ప్రతి తాండాలో సీసీ రోడ్లు వేసినట్లు తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ.48 కోట్ల క్యాన్సిల్ చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులకు చిత్తశుద్ధి ఉంటే రూ.48 కోట్లతో 24 రోడ్ల నిర్మాణానికి మరిన్ని నిధులు మంజూరు చేయించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. సీఆర్ఆర్ కింద ఎస్సీ కాలనీలో రోడ్ల నిర్మాణానికి రూ.10 కోట్లు, ఎంఆర్ఆర్ కింద ఐదు కోట్లు మరొక ఏడు కోట్లు మంజూరయ్యని తెలిపారు. కాంగ్రెస్ మంత్రులకు రూ.30 కోట్లు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలకు ఐదు కోట్లు ఇవ్వడం ఎంత వరకు సమంజసమన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మజీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

మురుగు నీరు పంటకు ప్రాణం

నవతెలంగాణ-టేక్మాల్





మురుగు నీరుతో పంటను కాపాడుకుంటున్న రైతు తన గోసను గురువారం నవతెలంగాణ బృందంతో పంచుకున్నారు. ఆరుతడి పంటలు వేసుకోవాలని అధికారులు గ్రామాలకు వచ్చి రైతులను మోటివేట్ చేసి పంటలు వేసుకునేలా నచ్చ చెప్పారు. తీరా పంటలు వేసుకున్నప్పటికీ నీటిని అందించడంలో అధికారులు విఫలమయ్యారు. చెరువు నీటి ఆధారంగా వేసుకున్న జొన్న పంటను చివరి దశకు వచ్చిందని ఇంకా రెండు తడులు పొలం తడిస్తే పంట చేతికి వస్తుందని సూరంపల్లి గ్రామానికి చెందిన మైలారం రత్నయ్య అన్నారు. కంటికి నిద్ర లేక కడుపుకు తిండి లేక కరెంటు కోసం ఎదురు చూస్తున్నామన్నారు. తనకున్న 30 గుంటల జొన్నను సాగు చేసుకుని కాపాడుకోలేకపోతున్నానని కంటతడి పెట్టాడు. . గ్రామంలో నల్లాల నుంచి మురికి కాలువలో పడ్డ నీటిని కట్టకట్టి మోటార్ ద్వారా జొన్న చేసుకు పారించుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పంట చేతికి వస్తే పెట్టుబడి పోను తమ కుటుంబానికి రెండు పూటలా తిండి గింజలన్నా మిగులుతాయని దిగాలుగా చెప్పారు.

బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం నాశనం అయ్యింది

- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



నవతెలంగాణ-పాపన్నపేట

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం నాశనమైందని, కమీషన్లతో మూటలు నింపుకున్నారే తప్ప రాష్ట్రం అభివృద్ధి చేయలేదని, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. పాపన్నపేట మంజీరాఫంక్షన్ హాల్ కార్యక్రమంలో పాల్గొని కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల గురువారం లబ్ధిదారులకు అందజేశారు. అంతకుముందు పాపన్నపేటలో కలెక్టర్ రాహుల్ రాజ్, ఆర్డీవో రమాదేవితో కలిసి సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. అనంతరం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రోహిత్ రావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేపట్టామని, దీంతో పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ఆనందం వెల్లి విరుస్తోందన్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలనే కాకుండా కొత్త పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామన్నారు. ఆహార భద్రత కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, నరేందర్ గౌడ్, ఆకుల శ్రీనివాస్, శ్రీకాంతప్ప, నిటలాక్షప్ప, శ్రీకాంత్ రెడ్డి, మూశెట్టి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ, ఉద్యోగ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించండి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.మహేందర్ రెడ్డి



నవతెలంగాణ-మనోహరాబాద్

గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలని మనోహరాబాద్ ఎంపీడీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి పెండింగ్ వేతనాలపై జెడ్పీసీ ఈఓ ఎల్లయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. ఇప్పటికైనా వేతనాలు చెల్లించకుంటే 19 తర్వాత ఏ రోజు అయిన సమ్మెకు వెల్లుతామని సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు గత 40 సంవత్సరాలుగా పంచాయతీనే నమ్ముకుని సేవలు చేస్తున్నా కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత లేని పరిస్థితి దాపురించిందన్నారు. జనవరి నుంచి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తానన్న సీఎం రేవంత్‌రెడ్డి హామీ నేటికి నెరవేరలేదని అన్నారు. గత ప్రభుత్వంలో ఇప్పటి మంత్రులు స్వయంగా కనీస వేతనాలు అమలు చేస్తామని మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేస్తానని ఉద్యోగ భద్రత కల్పిస్తానని, 34 రోజుల సమ్మె సందర్బంగా అనేక హామీలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాలనే అమలు చేస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 51 ద్వారా నైపుణ్యం లేని పనులు చేయించడం వల్ల జిల్లాలో 50కి పైగా కార్మికులు చనిపోయారని, ఇన్సూరెన్స్ సౌకర్యం లేక ఆ కుటుంబాలు వీధిన పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలను పరిష్కరించాలని లేదంటే ఈ నెల 19 తర్వాత ఏ రోజు నుండైనా రాష్ట్ర వ్యాప్తంగా నిర వధిక సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. అనంతరం మండలంలోని నాయకత్వం అంత రాబో యే కాలంలో నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మి కుల జిల్లా కార్యదర్శి అసిఫ్,స్వామి,వీరేశ్,రాములు, నర్సింలు,సుశీల, నరమ్మ, సతనారాయన,అర్జున్, ఎల్లం, మైసమ్మ, బలమని, లక్ష్మి ,స్వామి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు వేతనాలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు
- మున్సిపల్ కార్యాలయంలో వినతి



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మున్సిపల్‌లో పనిచేస్తున్న కార్మికులకు గత రెండు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు అన్నారు, గురువారం నర్సాపూర్ మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కడారి నాగరాజు మాట్లాడుతూ పట్టణం శుభ్రంగా ఉంచుతూ, చాలి చాలని వేతనాలతో జీవనం గడుపుతున్న మున్సిపల్ కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం ఎందుకు చేస్తున్నారో తమకు అర్థం కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫిబ్రవరి, మార్చ్ నెలలో చాలా ముఖ్యమైన పండగలు వచ్చిన వేతనాలు రాకపోవడంతో కార్మికుల బ్రతుకులు ఎలా ఉంటాయో అధికారులు అర్థం చేసుకోవాలన్నారు. అనేకమంది కార్మికులు పండగ చాలి చాలని విధంగా పండగలు జరుపుకోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నంబర్ 14 అనేక పోరాటాల మూలంగా వచ్చిన నర్సాపూర్ మున్సిపల్‌లో మాత్రం అమలుచేయకుండా కార్మికులకు అన్యాయం చేస్తున్నారని దీని మూలంగా డ్రైవర్లు, సానిటషన్ సూపర్వేజర్లు తీవ్ర నష్టపోతున్నారని మండిపడారు. ఈ కార్యక్రమంలో పుష్ప, రాములు, అనిత, సంగీత, జ్యోతి, శంకరయ్య, సుధాకర్, యాదగిరి, అశోక్, పాల్గొన్నారు.

మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా బీజేపీ

- నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి


ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా బీజేపీ పాలన కొనసాగుతుందని, రాష్ట్ర పీసీసీ కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏఐసీసీ అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశవ్యాప్తంగా తీసుకున్న జై బాపుజీ జై భీమ్‌జీ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి కార్యక్రమాన్ని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయికుమార్ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రాజిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి కార్యకర్తలతో కలిసి పురవీధుల గుండా తిరుగుతూ దేశ రాజ్యాంగ పరిరక్షణ కోసం జై బాపు జై భీమ్ జై సమ్మిదాన్ నినాదాలతో పురవీధుల గుండా తిరుగుతూ అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగం పరిరక్షణ ధ్యేయంగా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం బాలాజీ గార్డెన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య స్థిరత్వానికి పునాది అని కొనియాడారు. ఇంత పెద్ద ప్రజాస్వామ్యానికి బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తుందని విమర్శించారు. ఏప్రిల్ నెలలో పాదయాత్ర ద్వారా గ్రామస్థాయిలో ప్రజలను మరింత చైతన్యవంతం చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ మార్గదర్శకంలో కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు మహేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి తలారి మల్లేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు హాస్‌లో మల్లేష్ పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఆన్లైన్ దరఖాస్తుతో పాటు ధ్రువీకరణ పత్రాలివ్వాలి
- జెడ్‌పీసీఈఓ ఎల్లయ్య

నవతెలంగాణ-మనోహరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం యువత కోసం తీసుకువచ్చిన రాజీవ్ వివాహికాసాన్ని సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ సీఈవో ఎల్లయ్య సూచించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న యువత ఆన్లైన్ దరఖాస్తుతో పాటు ధృవీకరణ పత్రాలను స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని ఆయన సూచించారు. అలాగే రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 14 వరకు పొడిగించినట్లు ఆయన తెలిపారు. అలాగే రాజీవ్ యువ వికాసం ఆన్లైన్‌లో నమోదు చేసి ఎంపిడిఓ కార్యాలయంలో సమర్పించిన దరఖాస్తులను ఆయన పరిశీలించారు. వాటికి సంబంధించిన ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ మొదలైనవి ఎప్పటికప్పుడు తీసుకోవాలని ఎంపీడీఓ క్రిష్ణమూర్తికి సీఈవో సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఈఓ రంగాచార్యులు, ఎంపిఓ శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.



విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-నంగునూరు



విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమని లీగల్ అథారిటీ సర్వీసెస్ జిల్లా కార్యదర్శి స్వాతి రెడ్డి సూచించారు. గురువారం నంగునూరు మండలం అక్కెనపల్లి మోడల్ స్కూల్‌లో విద్యార్థిని, విద్యార్థులకు చట్ట పరంగా పొందే హక్కులు, బాధ్యతలు, చట్టాల పై లీగల్ అవేర్ నెస్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా స్వాతి రెడ్డి మాట్లాడుతూ ప్రజలు హక్కుల గురించి తెలుసుకున్నప్పుడే తమ హక్కులను రక్షించుకోగలుగుతారని, చట్టపరమైన అవగాహన ఉన్న వ్యక్తులు తమకు జరిగిన అన్యాయాలకు వ్యతిరేకంగా న్యాయం కోసం పోరాడగలరని, చట్టాల గురించి అవగాహన ఉన్నప్పుడే సమాజం శాంతియుతంగా ఉంటుందన్నారు. అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. అమ్మాయిలను ఎవరైనా అవహేళన చేసిన, ఏ విధమైన ఇబ్బందులకు గురి చేసిన వెంటనే ఎలాంటి సమస్య ఉన్న పోలీసులను గానీ న్యాయం సేవను గానీ సంప్రదించాలని తెలిపారు. సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిదని రాజగోపాల్ పేట ఎస్సై ఎండీ ఆసీఫ్ విద్యార్థినిలకు వివరించారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జానయ్య, అధ్యాపక బృందం, కోర్టు సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కేసీఆర్ హయాంలోనే పల్లెల అభివృద్ధి

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-దౌల్తాబాద్



సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం దొమ్మాట గాజులపల్లి గ్రామాలలో కెనాల్ కాల్వ ద్వారా నీటిపారుదల పరిశీలన కోసం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. దొమ్మాట గాజులపల్లి గ్రామాలలో పెద్ద చెరువు, పటేల్ చెరువు కుమ్మరి కుంట కన్నె కుంటలకు కెనాల్ నీరు రావడంతో ఎమ్మెల్యే ప్రత్యేక పూజా నిర్వహించి నీటిని విడుదల చేశారు. కాలువల ద్వారా నీరు గాజులపల్లి దాకా రావడానికి కృషి పట్టుదలతో పనిచేసిన దొమ్మాట గ్రామ సర్పంచ్ పూజిత వెంకట్ రెడ్డి, గాజులపల్లి శ్రీనివాస్, అప్పవారి శ్రీనివాస్‌లను, గ్రామాల ప్రజలను ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అభినందించారు. ఇరువురు సర్పంచులకు, రైతులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రెండు గ్రామాల తాజా మాజీ పాలకవర్గం సభ్యులు రైతులు పాల్గొన్నారు

విద్యార్థులపై లాఠీ చార్జి సరైంది కాదు

నవతెలంగాణ-కొండపాక



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి చేయడం దుర్మార్గమని రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు దేవి రవీందర్ అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములను గుంజుకొని కాంట్రాక్టర్లకు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు అమ్మాలనుకుంటున్న ప్రభుత్వ నిర్ణయం విరమించుకొని జీవవైవిధ్యాన్ని కాపాడాలన్నారు. హెచ్ సి యు భూములను కాపాడుకునే తరుణంలో విద్యార్థులు ఆందోళన చేస్తుంటే వారిపై విచక్షణరహితంగా దాడులు చేపిస్తు అక్రమ కేసులు బనాయిస్తూ విద్యార్థుల జీవితాలతో ముఖ్యమంత్రి చెలగాటమడుతున్నారన్నారు. హైదరాబాదుకు ఆక్సిజన్ అందించే అడవి కాపాడకపోతే భవిష్యత్ తరాలకు నష్టం జరుగుతుందన్నారు.. తమ యూనివర్సిటీ భూములను కాపాడుకునే ప్రయత్నంలో నిరసనలు చేస్తున్న విద్యార్థులను గుంట నక్కలు అంటూ ముఖ్యమంత్రి సంబోధించడం సరి కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని విరమించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో మాజీ సర్పంచి మైపాల్ తదితరులు ఉన్నారు

రేషన్ బియ్యం పంపిణీలో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు

నవతెలంగాణ-కొండపాక



రేషన్ బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరిగినా కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ మను చౌదరి హెచ్చరించారు. గురువారం కొండపాక మండలంలోని బందారం గ్రామంలో గల చౌక ధరల దుకాణంలో సన్నబియం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. చౌక ధరల దుకాణంలో 621 రేషన్ కార్డు లబ్దిదారు లు ఉన్నాయని, ప్రతి నెల 580 మంది రేషన్ కార్డు దారులు తప్పకుండా సరుకులు తీసుకుంటారని, ఈ నెల సన్న బియ్యం 125 క్వింటాల్ వచ్చాయని రేషన్ డీలర్ బైతి స్వామి కలెక్టర్‌కి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జిల్లాలో అన్ని రేషన్ షాపులలో రేషన్ కార్డుదారులకు అందజేస్తున్నారన్నారు. పంపిణీ వ్యవస్థలో ఎటువంటి పొరపాట్లు జరగ కుండా అధికారులు చూసుకోవాలని తప్ప నిసరిగా ఈ-పాస్ మెషిన్ లలో అప్లోడ్ చేశాకే బియ్యం పంపిణీ చేయాలని తెలిపారు. రేషన్ కార్డు దారులు ప్రతి ఒక్కరు సరుకులు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని రేషన్ డీలర్‌కు తెలిపారు అలాగే రిజిస్టర్లు తప్పనిసరిగా మెయిం టైన్ చేయాలని సూచించారు. వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న వారు సైతం రేషన్ కార్డు దారులు కలిగిన ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందజేస్తున్న 6 కిలోల సన్న బియ్యం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి తనూజ, మండల తహశీల్దార్ దిలీప్ కుమార్, గ్రామ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులపై లాఠీ చార్జి చేయడం దుర్మార్గం

సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సభ్యులు అమ్ముల బాలనర్సయ్య

నవతెలంగాణ-కొండపాక



శాంతియుతంగా విద్యార్థులు సెక్రటేరియట్‌కు ర్యాలీగా వెళుతున్న వారిపై పోలీసులు లాఠీ ఛార్జ్ చేయడం చాలా దుర్మార్గమైన చర్య అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నరసయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని వెలికట్ట చౌరస్తా వద్ద విలేకరులతో మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీ భూములను గుంజుకొని కాంట్రాక్టర్లకు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు అమ్మాలనుకుం టున్న ప్రభుత్వ నిర్ణయం విరమించుకొని జీవవైవిధ్యాన్ని కాపాడాలన్నారు. హెచ్ సి యు భూములను కాపాడుకునే తరుణంలో విద్యార్థులు ఆందోళన చేస్తుంటే వారిపై విచక్షణ రహితంగా దాడులు చేపిస్తు అక్రమ కేసులు బనాయిస్తూ విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్నారని మండిపడ్డారు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం హైదరాబాదుకు ఆక్సిజన్ అందించే అడవి కాపాడకపోతే భవిష్యత్ తరాలకు నష్టం జరుగుతుందన్నారు. తమ యూనివర్సిటీ భూములను కాపాడుకునే ప్రయత్నంలో నిరసనలు చేస్తున్న విద్యార్థులను గుంట నక్కలు అంటూ ముఖ్యమంత్రి సంబోధించడం సరైంది కాదన్నారు. ఇలాగే కొనసాగిస్తే భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు చేయాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు

ఈదురు గాలులతో వర్షం

నవతెలంగాణ-మర్కుక్



మండలంలోని పలు గ్రామాలలో గురువారం ఈదురు గాలులతో కూడిన వర్షం పడింది. మర్కుక్ పాములపర్తి, చేబర్తి, ఎర్రవల్లి, తదితర గ్రామాలలో వర్షం దంచికొట్టింది. గత కొన్ని రోజులుగా ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు వాతావరణం చల్లబడటంతో కాస్త ఉపశమనం లభించి,. కొన్ని పంటలకు మేలు జరిగింది. అకాల వర్షంతో పలుచోట్ల పంట నష్టం వాటిల్లడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అన్యాయాన్ని ఎదిరిస్తే అరెస్టులా, లూటీ తప్పంటే లాఠి దెబ్బలా

ముప్వతెలంగాణ- గజ్వేల్



ప్రకృతి నిర్మాణమైన పచ్చని అడవిని పరిరక్షించుకోవాలని కోరుతూ పోరాటం చేస్తున్న హెచ్ సి యు విద్యార్థులపై లాఠి ఛార్జ్ చేయడాన్ని బీ ఆర్ ఎస్ గజ్వేల్ మండలం యూత్ నేత మోహన్ బాబు తీవ్రంగా ఖండించారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా ఖుని చేస్తున్న కాంగ్రెస్ సర్కారుకు విద్యార్థులే అగ్ని మంటలై మరో ఉద్యమం మొదలుపెడుతారని మండిపడ్డారు. 1969 నుంచి నేటి వరకు కాపాడుకుంటూ వస్తున్న సెంట్రల్ యూనివర్సిటీ భూములను లాక్కోని ప్రభుత్వం అమ్ముకోవడం యావత్ తెలంగాణకు సిగ్గుతో కూడిన చర్య అన్నారు. అందినకాడికి లూటీ, ఎదిరిస్తే లాఠి అనే సిద్ధాంతాన్ని కాంగ్రెస్ పాటిస్తుందన్నారు. రాబోయే కాలంలో అధికారం విద్యార్థులదేనని మర్చిపొద్దు అన్నారు.

కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి

చెరుకు శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-దుబ్బాక



గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ సర్కార్‌తోనే సాధ్యమని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం అక్బర్ పేట భూంపల్లి మండలం చిట్టాపూర్,చౌదర్ పల్లి గ్రామాల్లో రూ.20 లక్షలతో (ఎంఎస్ఆర్ఈజీఎస్ నిధులు) నూతనంగా నిర్మించతలపెట్టిన సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులతో కలిసి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. అంతకుముందు మండలానికి చెందిన 20 మంది లబ్దిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటస్వామి గౌడ్, వెంకటేశం, కరాటే శ్రీకాంత్, సుమలత, ప్రసాద్ రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన కుమార్



నవతెలంగాణ-కొండపాక

అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన చింతల రవీందర్ యాదవ్‌ను బీఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ గురువారం కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. యాదవ సంఘం రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన చింతల రవీందర్ యాదవ్ హైదరాబాదు నుంచి కరీంనగర్ వెళ్తుండగా మార్గ మధ్యలో దుద్దెడ హరిత హెూటల్ వద్ద ఆగడంతో ఆయనను కుమార్ కలిసాడు. యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శి పోచబోయిన శ్రీహరి యాదవ్, జిల్లా అధ్యక్షులు మామిల్ల ఐలయ్య యాదవ్, జిల్లా యువత అధ్యక్షులు రాము యాదవ్, జిల్లా నాయకులు మీసం నర్సింలు యాదవ్ తదితరులున్నారు.

సూర్యవర్మకి అభినందనలు తెలిపిన అడ్వకేట్ బైరి ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ- సిద్దిపేటఅర్బన్



ఆర్టీఏ మెంబర్‌గా నియమితులైన సూర్యవర్మను మర్యాదపూర్వకంగా కలిసిన సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ డీసీసీ లీగల్ సెల్ జనరల్ సెక్రటరీ, అడ్వకేట్ బైరి ప్రవీణ్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. సూర్యవర్మను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ పార్టీని నమ్ముకొని పని చేసిన వాళ్లను పార్టీ అధిష్టానం ఎనాటికైనా గుర్తుస్తుందని అన్నారు. దానికి ప్రత్యక్ష నిదర్శనం తన నియామకమేనన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండబోయిన రాజు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వంలో దళిత, మైనార్టీలకు రక్షణ లేదు

రాజ్యాంగం జోలికి రావద్దు

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులకు, మైనార్టీలకు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు జై భీమ్ జై బాబు జై సంవిధాన్ నినాదంతో జరుగుతున్న పాదయాత్రలో భాగంగా గురువారం సిద్దిపేట అర్బన్ మండలం, తడకపల్లి, ఏన్సాన్పల్లి గ్రామాలలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగం సవరించడం అనే నిర్ణయాన్ని బిజెపి ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలో అన్ని వర్గాల ప్రజలు అన్ని మతాల ప్రజలు తమ న్యాయాన్ని పొందాలని బిజెపి వర్గ విభేదాలను మత విద్వేషాలను రెచ్చగొడుతుందని అన్నారు. రాజ్యాంగం జోలికి రావద్దని వస్తే దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతాయని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంప మహేందర్ దాస అంజయ్య మార్క సతీష్, బిక్షపతి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీ, మహిళ నాయకులు కవిత పాల్గొన్నారు.



అమిత్ షాను మంత్రి వర్గం నుంచి తొలగించాలి









నవతెలంగాణ-నంగునూరు

అమిత్ షాను మంత్రి వర్గం నుంచి తొలగించాలని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని నాగరాజు పల్లి, ఖానాపూర్, అంక్షాపూర్ గ్రామాలలో జై బాపు, జై భీమ్, జై సంవిధన్ భారత రాజ్యాంగ సంరక్షణ,దేశ ప్రజా సంరక్షణ పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ, అంబేద్కర్, నెహ్రూ వంటి జాతీయ నాయకులను "సాధారణీకరించడానికి" బీజేపీ నాయకత్వం ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ ఆరోపించారు. రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్‌ను "అవమానించేలా" పార్లమెంటులో చేసిన వ్యాఖ్యలకు హెూంమంత్రి అమిత్ షాను నరేంద్ర మోడీ తక్షణమే మంత్రి పదవి నుంచి తొలగించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాదయాత్ర ఇంచార్జిలు, బొమ్మల యాదగిరి, ఎల్లం యాదవ్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు,తప్పేట శంకర్, బ్లాక్ అధ్యక్షులు అచ్చిన సత్తయ్య,బాగు శ్రీకాంత్ యాదవ్, రాగుల కృష్ణ,గాండ్ల రమేష్,తిప్పని రాజేశ్వర్, రంగు అశోక్, కుసుంభ రాజేశం, మాజీ సర్పంచ్ చేర్యాల బాలయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు, ముక్కెర లింగం, ఘనపురం రమేష్,గార్ల పాటి విక్రమ్ రెడ్డి,బొంగోని సతీష్ గౌడ్,ఆరెపల్లి సురేష్,భాస్వరాజ్ రాములు,మోతెకాని కనకయ్య బంగారు నర్సింలు,రజినీకాంత్,గూడెపు కనకయ్య గొట్టం రంగారెడ్డి,ఇమ్రాన్ భూశిరెడ్డి వెంకట్ రెడ్డి, భూశిరెడ్డి నర్సింహా రెడ్డి పిల్లి నర్సింలు,శేఖర్ రెడ్డి,లు పాల్గొన్నారు

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

భారత రాజ్యాంగాన్ని అవమానించే విధంగా కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి అన్నారు గురువారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 3, 4, 15, 16వ వార్డు లలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న పద్ధతులు మహెూన్నత వ్యక్తులను కించపరిచే విధంగా ఉన్నాయని మండిపడ్డారు. ఇందులో భాగంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, అనే నినాదంతో గ్రామస్థాయిలో పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ని కేంద్రమంత్రి అమిత్ షా అవమానించేలా మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్‌పై అహంకారపూరితంగా చేసిన వ్యాఖ్యలను దేశ ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా ఎన్డీఏ ప్రభుత్వం ఆగడాలను ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు గ్రామస్థాయి పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఊడెం సారిక శ్రీనివాస్ రెడ్డి, నక్క రాములు గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కోనమైన పావని కన్నయ్య యాదవ్, జంగం రమేష్ గౌడ్, సత్యం, సమీర్, లక్ష్మణ్, నాగరాజు, పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

రాజ్యాంగ పరిరక్షణ కాపాడటమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరు కు శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహనికి పూల మాల వేసి తొగుట నుండి కాన్గల్ గ్రామం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం మాట్లాడుతూ బానిసత్వంలో మగ్గుతున్న భారత దేశానికి గాంధీజీ నాయకత్వంలో స్వాతంత్రాన్ని సాధించడం గొప్ప విషయన్నారు. ప్రజ లందరికీ సమానత్వం స్వేచ్ఛను ఇవ్వడానికి బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాశారని గుర్తు చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ అగ్రవర్ణాల పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గంలోని నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక

కొండపాక , కుకునూరు పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో పాదయాత్ర నిర్వహించారు. భారత రాజ్యాంగ పరిరక్షణ- మనందరి బాధ్యత, దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరుతూ కొండపాక మండలంలో గురువారం యాత్ర నిర్వహించారు. మండలంలోని దర్గా గ్రామంలో ప్రారంభమైన పాదయాత్ర బందారం, అంకిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో జరిగింది.కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు, కుకునూరు పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి, కొండపాక మండల ఇన్చార్జి కోఆర్డినేటర్ రెడ్డమైన రవీందర్‌లు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న దమనకాండకు వ్యతిరేకంగా, దేశంలో మనుధర్మాన్ని, చాతుర్వర్ణ వ్యవస్థను అమలు చేస్తున్న దానికి వ్యతిరేకంగా ఈ పాదయాత్ర కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొయ్యడ వెంకటేశం , మండల సీనియర్ నాయకులు బట్ట పరశురాములు , మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మల్లికార్జున, మాజీ ఎంపీపీ అనసూయ కనకరాములు, కొండపాక యూత్ ప్రెసిడెంట్ బాబు, పి ఏ సి ఎస్ డైరెక్టర్ సురేందర్ రావు, యూత్ వైస్ ప్రెసిడెంట్ మెరుగు ప్రభాస్ , కందూరి ఐలయ్య పాల్గొన్నారు.

ప్రతి పేదోడు కడుపు నిండా తినాలనేదే ప్రభుత్వ లక్ష్యం





నవతెలంగాణ-దుబ్బాక



తారతమ్యాలు లేకుండా పేదలకు సన్న బువ్వ అందించడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం అక్బర్ పేట భూంపల్లి మండలం పోతారెడ్డిపేటలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని ఎమ్మార్వో మల్లికార్జున్ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి కమలాకర్, సోలిపేట ప్రసాద్, నాయకులు సుమలత, బాలై వెంకటేశం, మాజీ సర్పంచ్ శంకర్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్ పలువురున్నారు.

నవతెలంగాణ-దౌల్తాబాద్

ప్రతి పేదోడు కడుపు నిండా తినాలనేదే ప్రభుత్వ లక్ష్యమని టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి అన్నారు. మండల పరిధిలో కోనాపూర్ గ్రామంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఆహార భద్రత పథకంలో భాగంగా రేషన్ కార్డు లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్ రాజిరెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంచమి వినోద్,గ్రామ అధ్యక్షుడు పంచమి కుమార్,మాజీ వార్డు సభ్యులు తిప్పగొని బాబుగౌడ్,యూత్ కాంగ్రెస్ కార్యదర్శులు రామస్వామి,రాంబాబు,మిద్దె బాబు, శ్రీకాంత్, దుర్గ ప్రసాద్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-రాయపోల్



పేద ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యంతో కడుపునిండా అన్నం పెట్టాలన్న సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సిందం శశికాంత్‌లు తెలిపారు. గురువారం రాయపోల్ మండలం ఆరేపల్లి, లింగారెడ్డి పల్లి, ముంగిస్ పల్లి, కొత్తపల్లి, రాంసాగర్ గ్రామాలలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్రంలోని పేద, దిగువ మధ్య తరగతి వర్గాల కోసం చారిత్రక నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వంకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప మల్లేశం, గొల్లపల్లి మహేష్,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు తుడుం ప్రశాంత్, గ్రామ అధ్యక్షులు బాకీ మల్లేశం, సాయిబాబు, డీలర్ నర్సింలు, కిరణ్, బాలన్ రావు, హంస, శ్రీనివాస్, కొమురయ్య, జానకిరావు, జానీ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- గజ్వేల్



సన్న బియ్యంతో పేదల కడుపు నింపదని ప్రభుత్వ లక్ష్యమని గజ్వేల్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు గజ్వేల్ మహేష్ అన్నారు. పేద ప్రజలకు సన్నబియ్యం ఇస్తున్న రాష్ట్రంగా తెలంగాణ దేశచరిత్ర లో నిలిచిపోతుంది అన్నారు. రేషన్ షాప్ డీలర్ వినియోగదారులకు ఎక్కువ సమయం ఇచ్చి వారికి సహకరించాలని కోరారు. గత ప్రభుత్వం సన్న వడ్లు పండించమని ఆగం చేసిందన్నారు. మన ప్రాంతంలో పండించిన సన్న వడ్లను రేషన్ షాపు ద్వారా పేద ప్రజలకు ఉచితంగా ఇవ్వడం అభినందనీయం ఆయన కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని లింగాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గ్రామంలోని రేషన్ షాపులో పంచాయతీ కార్యదర్శి గడ్డం రాజు, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గద్దల చంద్రయ్య, ముక్క కనకయ్య, జెల్ల శ్రీనివాస్, మల్లయ్య, భాస్కర్, రామ్ రెడ్డి, డీలర్ డిష్ల నాయక్ పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ లక్ష్యం

- మండలంలో జై..బాపు..జై భీమ్..జై సంవిధాన్ ర్యాలీ
- అంబేద్కర్,మహాత్మాగాంధీ విగ్రహాలకు పూలమాలలు



నవతెలంగాణ-బెజ్జంకి

ప్రపంచ దేశాలకు దిక్సూచిగా నిలిచిన భారత రాజ్యాంగాన్ని కేంద్రంలోని బీజేపీ విచ్ఛిన్నం చేయడానికి కుట్ర పన్నుతోందని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని, రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మహాత్మాగాంధీ విగ్రహనికి పూలమాల వేసి జై బాపు..జై భీమ్..సంవిధాన్ యాత్రను రత్నాకర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పులి క్రిష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి గుండారం గ్రామం వరకు యాత్ర సాగించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే దేశానికి రక్షణ కవచమని కాంగ్రెస్ శ్రేణులు కొనియాడారు. ఏఎంసీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ప్రభాకర్, నాయకులు రొడ్డ మల్లేశం, బైరి సంతోష్, శెట్టి రాజు, గూడెల్లి శ్రీకాంత్, అయా గ్రామాల కాంగ్రెస్ శ్రేణులు హాజరయ్యారు.

బీజేపీ ఆవిర్భవ దినోత్సవం పురస్కరించుకోని వారం రోజుల పాటు కార్యక్రమాలు

బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్

నవతెలంగాణ - సిద్దిపేట



బీజేపీ ఆవిర్భవ దినోత్సవం పురస్కరించుకోని వారం రోజుల పాటు జిల్లా అంతట కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ తెలిపారు. సిద్దిపేట జిల్లా పదాదికారుల సమావేశం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కీర్తి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 6 న బీజేపీ ఆవిర్భవ దినోత్సవం పురస్కరించుకోని జిల్లా అంతటా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 6న జెండా ఆవిష్కరణలు, 7న ప్రతి క్రియా శీల కార్యకర్త ఇంటిపై జెండా ఎగుర వేయాలని, 8, 9న క్రియాశీల సభ్యులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. 10, 11, 12 తేదీల్లో గావ్ / బస్తీ చలో అభియాన్‌లో పాల్గొనాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా లబ్ది పొందిన వారిని ప్రతి గ్రామం/ బస్తీలో కలిసి, పార్టీ సంక్షేమ పథకాలను వివరించాలని సూచించారు. సన్న బియ్యం కాంగ్రెస్ ప్రభుత్వంమే ఇస్తున్నామని చెప్పుకుంటున్నారని, అందులో 5 కేజీల బియ్యం కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రతి రేషన్ షాప్‌లో ప్రధాని మోడి ఫోటో పెట్టాలని కార్యకర్తలకు సూచించారు. ఈ నెల 15 లోపు అన్ని మండల, బూత్ కమిటీలను ఏర్పాటు చేస్తారని తేలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగ రాంచంద్రారెడ్డి, దూది శ్రీకాంత్ రెడ్డి, జై సురేంద్రారెడ్డి, సతీష్, గుండ్ల జనార్దన్, ఉమా రెడ్డి, శివకుమార్, శివ, రామ్ రెడ్డి, వివిధ మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామంలో గురువారం దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు నిజాం రజాకార్లతో తలపడిన నిప్పు కణిక తెలంగాణ స్వేచ్ఛ సమసమాజం కోసం ప్రాణ త్యాగం చేసి అమరుడైన దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా నంగునూరు మండలం సిద్దన్నపేట ఎక్స్ రోడ్డు వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం మండల అధ్యక్షులు బెదురు తిరుపతి, కురుమ సంఘం నాయకులు నకీర్త రాజు మల్లు,కొన్నె సంపత్,బెదురు పర్శరాములు,బెదురు రాజు,నకీర్త రాజు, ఒరుగంటి ప్రశాంత్, ఎట్ల సాయి, బెదురు అజయ్, బెదురు శ్రీను,బెదురు రాకేశ్, కొన్నే సంపత్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక

తెలంగాణలో భూస్వాములకు వ్యతిరేకంగా అతి చిన్న వయసులోనే పోరాడిన సాయుధ యోధుడు దొడ్డి కొమురయ్య అని కురుమ సంఘం కొండపాక మండలం అధ్యక్షులు ఎర్రోళ్ల రమేష్ అన్నారు. వెలికట్ట ఎక్స్ రోడ్డు వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఐలం శివ, వాసరి లింగారావు వర్కింగ్ ప్రెసిడెంట్లు కొయ్యడ వెంకటేశం,గజ్వేల్ సుదర్శన్, యూత్ అధ్యక్షులు వేముల బాబు, ఉపాధ్యక్షులు మేరుగు ప్రభాస్, త్రినేష్, ప్రవీణ్, నరేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు



కామన్ డైట్ మెనూ తప్పకుండా పాటించాలి

జిల్లా కలెక్టర్ మను చౌదరి

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



పాఠశాలలో కామన్ డైట్ మెనూ తప్పకుండా పాటించాలని అధికారులను కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు. గురువారం సిద్దిపేట పట్టణంలోని ఇస్లామియా కళాశాలలో కొనసాగుతున్న తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలను కలెక్టర్ మను చౌదరి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ మేరకు గురుకుల పాఠశాలలో తరగతి గదులను, భోజనశాల, వంటశాల, డార్మెటరీని తనిఖీ చేశారు. ఆనంతరం కాసేపు విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు. ప్రతి రోజూ న్యూస్ పేపర్ చదవాలని విద్యార్థులకు సూచించారు. తరగతి గదిలో ఉపాధ్యాయులను ప్రశ్నలు ఎక్కువగా అడగాలన్నారు. రాబోయే పరీక్షల కోసం విద్యార్థులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సలీం, ప్రిన్సిపాల్ శ్రీవాణి పాల్గొన్నారు.

సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య సేవలు మరువలేనివి



నవతెలంగాణ-చేర్యాల : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమురయ్య సేవలు మారువలేనివని కురుమ సంఘం నాయకులు అన్నారు. దొడ్డి కొమురయ్య 98వ జయంతి సందర్భంగా గురువారం చేర్యాల పట్టణ కేంద్రంలోని అంగడి బజారులో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నాడు సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య ముందుండి నడిచారన్నారు. నిజాం రజాకార్ల ఆగడాలు, అకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడి రజాకార్ల తుపాకీ తూటాలకు నేలకొరిగిన వీరుడు, తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. దొడ్డి కొమురయ్య సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని, ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసి సుందరీకరణ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం రాష్ట్ర నాయకులు అందె బీరయ్య, అందె నాని బాబు, మీస సత్యనారాయణ, అందె అశోక్, ఒగ్గు రాజు, మాజీ కౌన్సిలర్ చెవిటి లింగం, కామల్ల అనిల్, జంగిలి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందజేయాలి

నవతెలంగాణ-నంగునూరు



విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందజేయాలని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ స్పెషల్ ఆఫీసర్‌ను ఆదేశించారు. గురువారం నంగునూరు మండలం నర్మెట కస్తూర్బా గాంధీ పాఠశాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల అటెండెన్స్, పాఠశాల రిజిస్టర్‌లు, మధ్యాహ్న భోజనం, గోదాములో నిల్వ ఉన్న కూరగాయలు, బియ్యాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని ఆరా తీసి సమస్యలు ఉంటే చెప్పాలన్నారు. ఆమె వెంట డీఈఓ దేవకీదేవి, తహసీల్దార్ సరిత, ఎంఈఓ తగిరెడ్డి దేశిరెడ్డి, ఎంపీడీఓ లక్ష్మప్ప, స్పెషలాఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు గోడ కూలి వ్యక్తి మృతి

ఇద్దరికి తీవ్రగాయాలు

గజ్వేల్ మండలం జాలిగామాలో ఘటన

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్ :





ప్రమాదవశాత్తు గోడకూలి ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సంఘటన గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం గజ్వేల్ పట్టణానికి చెందిన మహమ్మద్ హిమ్మత్ ఖాన్(45) ప్లంబర్ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుండేవాడు. జాలిగామ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఓ గోదాంలో ప్లంబర్ పనికి వెళ్ళాడు. అనంతరం ప్రహరీ గోడ పక్కన మహమ్మద్ హిమ్మత్‌ఖాన్ కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లాడు. అదే సమయంలో ఒక్కసారిగా అతనిపై ప్రహరీ గోడ పడిపోయింది. ఈ ప్రమాదంలో ఊపిరాడక హిమ్మత్‌ఖాన్ అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు గమనించి గజ్వేల్ పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న సిఐ సైదా దర్యాప్తు చేపట్టారు. అక్కడే ఉన్న వాచ్‌మెన్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గజ్వే ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సైదా తెలిపారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి



నవతెలంగాణ-చిన్నకోడూరు

రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను కాపాడుకోవడానికి ప్రజలంతా ఏకమై పార్టీలకతీతంగా రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని సిద్దిపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజ్జు యాదవ్ సూచించారు. గురువారం మండల పరిధిలోని చెర్లంకిరెడ్డి పల్లి, సికింద్లాపూర్ గ్రామాల్లో అజ్జు యాదవ్ జై బాపు..జై భీమ్..జై సంవిధాన్ యాత్ర నిర్వహించారు. రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. బీసీ సెల్ మండలాధ్యక్షుడు బంక చిరంజీవి యాదవ్, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి చిక్కుడు అనిల్ కుమార్, సేవాదళ్ మండలాధ్యక్షుడు అరుకుల శ్రీకాంత్ యాదవ్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు వాసరి అజయ్, మండల కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

హెచ్‌సీయూ భూమిని యూనివర్సిటీకి కేటాయించాలి

ప్రజా సమస్యలపై గాలికొదిలేసి భూములపై కన్నేసిన సర్కార్



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్ : ప్రజా సమస్యలను పక్కనపెట్టి రాష్ట్ర భూములను అమ్మడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కన్నేసిందని బీఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు రెడ్డి యాదగిరి అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ సిద్దిపేట రూరల్, చిన్నకోడూరు, నారాయణపేట, నంగునూరు మండలాల బీఆర్ఎస్వి అధ్యక్షులతో కలిసి హెచ్ సి యు విద్యార్థులకు మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ ప్రాంత ప్రజల ఆయువు హెచ్సీయూ అటవీ ప్రాంతం అని అటువంటి ప్రాంతాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తన ఆదాయ సమీకరణల కోసం ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడాన్ని తీవ్రంగా ఖండించారు. హెచ్సీయూ భూమిని యూనివర్సిటీకి కేటాయించాలని డిమాండ్ చేశారు. నిరసన తెలియజేస్తున్న విద్యార్థులపై పోలీసు బలగాలతో కేసులు నమోదు చేస్తూ అడ్డు వచ్చిన విద్యార్థులను ఇష్టారీతిగా కొట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండల అధ్యక్షులు గుజరాజు, బండి శ్రీకాంత్ ఆకుల సతీష్ గోవిందారం రవి, బిక్షపతి, మధు ప్రశాంత్ పరశు రాములు సతీష్ భానుచందర్ రాజశేఖర్ రెడ్డి ఆకాష్ నాగరాజు యోగేష్ సాయి రెడ్డి బాబు, వేణు తదితరులు పాల్గొన్నారు.

కమ్ముకుంటున్న మబ్బులు...రైతన్నకు గుబులు





గజ్వేల్ మండలం అక్కారంలో చేతికొచ్చిన పంట

గజ్వేల్ మార్కెట్‌లో తడిసిన ధాన్యం

నవతెలంగాణ-గజ్వేల్

అకస్మాత్తు వానలు అన్నదాతను ఆగం చేస్తున్నాయి. వారం క్రితమే చిన్న చిన్న రాళ్ళ పరిమాణంతో వడగళ్ళు పడడంతో... జిల్లా వ్యాప్తంగా పంట చెనులు దెబ్బతిన్నాయి. అయితే తాజాగా గురువారం కూడా ఆకాశంలో మబ్బులన్నీ నల్లబడడంతో రైతన్నకు ఆందోళన మొదలైంది. ఒక్క వారం పది రోజుల్లో పంట మొత్తం కోతకు వస్తుంది అని.. ఇలాంటి సమయంలో వర్ష సూచన వుండడంతో ఏం చేయాలో తెలియక దిగులు చెందుతున్నాడు. రెండ్రోజుల పాటు వుమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా వర్షాలు వున్నాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ఈ ఆందోళన అధికమైంది. సిద్దిపేట జిల్లాలో మూడు లక్షల 50 వేల ఎకరాలలో వరి పంట సాగు చేశారు. ఇటీవల కురిసిన రాళ్ల వర్షానికి 300 ఎకరాల వరకు నష్టపోయింది. భూగర్భ జలాలు అడుగంటడంతో మరో పదకొండు వందల ఎకరాలు ఎండిపోయింది. రైతులకు అతివృష్టి, అనావృష్టితో దెబ్బతింటున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో రైతును ఆదుకునేందుకు బీమా సైతం అమలు చేయాల్సిన అవసరం ఉంటుంది. ఒక్క ఎకరాకు రైతు దాదాపు రూ45 వేల వరకు ఖర్చు పెడుతున్నారు. అతివృష్టి, అనావృష్టితో పాటు తెగులు రైతుకు ఇబ్బందులు వస్తున్నాయి. మరోపక్షం రోజుల్లో చేతికొచ్చే పంటకు చెడగొట్టు వర్షాలు కురిసి పంటలు నష్టపోతున్నాయి. జిల్లాలో హుస్నాబాద్ ప్రాంతంలో వరి కోతలు కొంత ప్రాంతం ప్రారంభమైంది. గజ్వేల్, సిద్దిపేట, చేర్యాల, దుబ్బాక ప్రాంతంలో మరోపక్షం రోజులు పట్టే అవకాశం ఉంది. దీనికి తోడు వాతావరణం శాఖ వర్షాలు పడవచ్చని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. దీంతో ఏం చేయాలో అర్థం కాని పరిస్థితిలో రైతులు ఉన్నారు.

మార్కెట్‌లో తడిసిన ధాన్యం

ఆకాల వర్షం కారణంగా గజ్వేల్ మార్కెట్ యార్డ్‌లో పొద్దు తిరుగుడు ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. గురువారం కురిసిన వర్షానికి మార్కెట్లో రాయపోల్ మండలం అనాజ్ పూర్, తిమ్మక్పల్లి గ్రామాల చెందిన రైతులుమార్కెట్లో విక్రయానికి ఉంచగా 10 రోజులుగా కొనుగోలు చేయడం లేదని రైతులు వాపోయారు. చివరకు గురువారం కురిసినవర్షానికి ధాన్యం పూర్తిగా తడిసిపోయిందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతులు కోరారు.

ఉరుములతో భయం అవుతుంది.

రైతు పోచయ్య, రాయపోల్



ఉరుములు మెరుపులతో భయమేస్తుంది. వారం రోజులైతే పంట చేతికి వస్తుంది. మొన్న కురిసిన వర్షాలకి కొంత నేలకొరిగింది.

వర్షాలుమళ్లీ కురుస్తున్నాయి. పంట చేతికి వచ్చే సమయంలో వాతావరణం భయపెడుతుంది.

పెట్టుబడి కూడా వస్తుందో రాదో

రైతు నాగరాజు, వర్గల్



తాను రెండు ఎకరాలు వరి సాగు చేశాను. సుమారు రూ 70 వేల వరకు ఖర్చు వచ్చింది. వారం రోజులు అయితే పంట కోతకు వస్తుంది. ఈలోపు చెడగొట్టు వానలు కొడుతున్నాయి. దీనివల్ల నష్టపోయే అవకాశం కనిపిస్తుంది. వారం రోజులు అయితే గట్టుకెక్కుతాం.

వరి కోతకు సమయం ఉంది

డీఏవో రాధిక

జిల్లాలో వరి పంట చేతికి వస్తుంది. మరో పక్షం రోజుల్లో కోతలు ప్రారంభించే అవకాశం ఉంది. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో కొంతమంది రైతులు మొదలుపెట్టారు. ఇంకా మార్కెట్‌కు రాలేదు.

ధాన్యం కొనుగోలు చేయాలని మార్కెట్ ముందు రైతుల ధర్నా

పొద్దు తిరుడుగు ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిపై సొసైటీ చైర్మన్ మండిపాటు.

మార్కెట్ ముందు రైతులతో కలిసి ధర్నా చేసిన బీ ఆర్ ఎస్.

నవతెలంగాణ-తొగుట





అరుగాలం కష్టించి పండించిన పంటను కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సిగ్గు చేటని సొసైటీ చైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డిలు మండిపడ్డారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో పొద్దు తిరుగుడు ధాన్యం కొనుగోళ్ల గత 15 రోజులుగా నిలిచిపోవడంతో రైతులతో కలిసి పొద్దు తిరుగుడు ధాన్యంను పరిశీలించారు. 15 రోజులుగా ధాన్యం కొనుగోళ్ల నిలిచిపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పొద్దు తిరుగుడు ధాన్యంతో మార్కెట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ కోడ్‌లో గత నెల 3న తేదీన తొగుటలో పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారన్నారు. గత నెల 21 వరకు కేవలం 3300 క్వింటాళ్ల కొనుగోలు చేసి, అప్పటి నుంచి కొనుగోలు నిలిపి వేశారని ఆరోపించారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలో చివరి గింజ వరకు కొనుగోలు చేశారని గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంతో రైతులు పడ రాని పాట్లు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొద్ది రోజుల్లో వరి ధాన్యం కొనుగోళ్ల ప్రారంభమైతే, ఆ ధాన్యం ఎక్కడ పోయాలని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోళ్ల ప్రారంభించి చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. మార్పు రావాలి అంటే కాంగ్రెస్ రావాలన్నారని, వారు కోరుకున్న మార్పు వచ్చిందన్నారు. తెలంగాణలో ఎక్కడ చూసినా ఎరువులు, విత్తనాలు, కొనుగోళ్ల కోసం, సాగునీరు, తాగునీరు కోసం, కరెంటు కోసం, ధాన్యం కొనుగోళ్ల కోసం రైతులు ఆందోళనలు చేస్తున్నారన్నారు. కేసీఆర్ హయాంలో వేసిన పంట ఎండిపోయిన దాఖలాలు లేవని, నేడు అంతటా పంటలు ఎండిపోతున్నాయని మండిపడ్డారు. అందువల్లనే కరువు కటకాలు వస్తున్నాయన్నారు. ఎండింది పంట పోను, పండిన కాస్త పంటను కూడా కొనుగోలు చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎస్ఐ రవికాంత్ రావు జోక్యం చేసుకొని మీ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. పొద్దు తిరుగుడు ధాన్యంను వెంటనే కొనుగోళ్ల చేయాలని తహసీల్దార్ కార్యాలయంలో అర్ఐకి వినతి పత్రం అందించారు. ఆందోళనలో సొసైటీ వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి, బీఆర్ఎస్ నాయకులు చిలువేరి మల్లారెడ్డి, బక్క కనకయ్య, మంగ నర్సింలు, మంగ యాదగిరి, నంధారం నరేందర్ గౌడ్, బండారు రమేష్ గౌడ్, జహంగీర్, రైతులు తదితరులు పాల్గొన్నారు...

రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తున్న కేంద్ర ప్రభుత్వం

గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

నవతెలంగాణ-మర్కుక్



భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పాలన సాగిస్తుందని దేశప్రజలందరూ భారత రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వామ్యమవ్వాలి, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు. ఏఐసీసీ, పీసీసీ ఆదేశాల మేరకు గురువారం మండల పరిధిలోని కరకపట్ల , దామరకుంట కాశిరెడ్డిపల్లి గ్రామాలలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం, దేశాన్ని కాపాడుకుందాం .. అనే నినాదాలతో ముందుకు సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఆదర్శంగా నిలిచిన గొప్ప రాజ్యాంగమని, దానిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందని గుర్తు చేశారు. పార్లమెంట్లో అమిషా తన ప్రసంగంలో రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడలేక నోటికొచ్చినట్లు మాట్లాడుతూ, భారతదేశ రాజ్యాంగ నిర్మాత రచయిత డాక్టర్, బిఆర్ అంబేద్కర్ ను అవమానపరుస్తూ మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకోలన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు ప్రజలందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం గౌడ్, మండల అధ్యక్షులు కనకయ్య గౌడ, మండల ఉపాధ్యక్షులు యాదగిరి, వివిధ గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు పత్తి నర్సింలు యాదవ్, సింగం వెంకటేష్ , నర్సింలు, నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

గురుకుల హాస్టల్‌లో ఎలుకల కలకలం

విద్యార్థులను కరిచిన ఎలుకలు

నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘీక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో ఎలుకలు విద్యార్థులను కరిచాయి. గత పది రోజులుగా సుమారు 10 మంది విద్యార్థులను ఎలుకలు కరిచినట్లు సమాచారం. ఎలుకలు కరిచిన విద్యార్థులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి టీటీ ఇంజక్షన్‌లు వేయించారు. ఎలుకలు సంచరిస్తున్న సమీపాలలో పాములు సైతం సంచరించే అవకాశం ఉంది. ఇదిలాగే కొనసాగితే విద్యార్థుల పరిస్థితి ఏంటని, ఇప్పటికైన అధికారులు, ఉపాధ్యాయులు చొరవతీసుకొని తగు చర్య తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



నూతన బాత్‌రూమ్స్ నిర్మాణం జరుగుతున్నందున...

- ప్రిన్సిపాల్ వెంకటరాంరెడ్డి

విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా చూసుకుంటాం. ఇటీవల ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో నూతనంగా బాత్‌రూమ్స్ తదితర అభివృద్ధి పనులను చేపడుతున్నాం. దీంతో బయటకు వచ్చిన ఎలుకలు రాత్రి వేళలో వస్తున్నట్లున్నాయి. ర్యాట్ బిట్‌లు సైతం ఏర్పాటు చేస్తున్నాం. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

వల్లంపట్లలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

నవతెలంగాణ-మద్దూరు : మండలంలోని వల్లంపట్ల గ్రామంలో కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆలేటి యాదగిరి, ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 98 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య చేసిన సేవలు మరువలేని అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు చెట్కూరి శ్రీశైలం, తిరుపతి, రవీందర్, ఆంజనేయులు, మీసా ఐలయ్య, ఆలేటి రవి, మల్లయ్య, యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానాన్ని అమలు చేయాలి

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి

సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాల స్వామి.

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన కనీస వేతన వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాల స్వామి అన్నారు. గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా బ్యాంక్ అకౌంట్ లోనే కార్మిక ఖాతాలో పెండింగ్ వేతనాలు వెంటనే జమ చేయాలన్నారు. గురువారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ సమావేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి తునికిమహేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాల స్వామి మాట్లాడుతూ ఎన్నికల ముందర కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కనీస వేతనాలు అమలు చేస్తాం, అర్హత కలిగిన వాళ్ళను పర్మినెంట్ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయకపోగా నెలలు తరబడి వేతనాలు పెండింగ్‌లో ఉంటున్నాయని విమర్శించారు. అర్హత కలిగిన వాళ్లను పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 7న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే ఏప్రిల్ 19 తర్వాత ఎప్పుడైనా నిరవధిక సమ్మెకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోతపాక వినోద్ కుమార్, జిల్లా నాయకులు, ప్రభాకర్, రాజమౌళి,కనకయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



నిషేధిత గంజాయి విక్రయదారుడు అరెస్ట్

తపంచ నాటు తుపాకి స్వాధీనం చేసుకున్న పోలీసులు

నవతెలంగాణ-గుమ్మడిదల





గుమ్మడిదల మండలంలోని దోమడుగు పంచాయతీ పరిధిలో గంజాయి విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు తనిఖీ నిర్వహించారు. ఇట్టి విషయమై సీఐ నయీముద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్ రాష్ట్రానికి చెందిన భూపేందర కుమార్ శర్మ (24) గ్రామం హేల, శోబేరా తాలూకా, సరన్ జిల్లా , మిథున్ బీహార్ రాష్ట్రం గారలు సుమారు ఆరేండ్ల క్రితం జీవనోపాధి కోసం ఉపాధి దోమడుగు గ్రామంలో అద్దెకు రూమ్ తీసుకొని శ్యామ్ పిస్టన్ కంపెనీ లో పని చేస్తున్నారు. ఇట్టి పని ద్వారా వచ్చే జీతం సరిపోక ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో భూపేందర కుమార్ శర్మ, మిథున్‌లు కలిసి అప్పుడప్పుడు బీహార్ నుంచి ఎండు గంజాయిని తీసుకువచ్చి చిన్న చిన్న పాకెట్లల్లో ప్యాక్ చేసి ఇక్కడ అమ్మి డబ్బులు సంపాదించుకుంటున్నారు. గంజాయి అమ్మే క్రమంలో ఎవరైనా అడ్డు వస్తే వారిని బెదిరించడానికి, గత ఏడాది అక్టోబర్ నెలలో భూపేందర కుమార్ శర్మ తన సొంత రాష్ట్రం అయిన బీహార్ వెళ్ళి తన ప్రక్క గ్రామానికి చెందిన రోహిత్ దగ్గర ఒక తపంచా నాటు తుపాకి రెండు రౌండ్లు కొనుగోలు చేసి, దోమడుగు గ్రామం వచ్చి ఇక్కడ కిరాయికి ఉంటున్న తన రూమ్‌లో దాచి ఉంచినట్లు తెలిపారు. మిథున్ బీహార్ వెళ్ళి రైలు మార్గం ద్వారా ఎండు గంజాయి ని ఇక్కడికి తీసుకు వచ్చి భూపేందర కుమార్ శర్మకు ఇవ్వగా అట్టి గంజాయిని తాను ఉండే అద్దె రూమ్‌లో ఉంచుకొని క్రైవిక్రయాలు జరుపుకొనే క్రమంలో గురువారం గుమ్మడిదల పోలీసు వారికి నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ మహేశ్వర్ రెడ్డి సిబ్బంది కలిసి భూపేందర కుమార్ శర్మ ఉండే అద్దె రూమ్‌ని తనికి చేయగా 930 గ్రాముల ఎండు గంజాయి, ఒక తపంచా నాటు తుపాకి, రెండు రౌండ్లు బుల్లెట్ దొరికినట్లు సీఐ తెలిపారు. వీటితోపాటు గంజాయిని ప్యాకింగ్ చేయడానికి వాడే వేయింగ్ మిషన్, హీటింగ్ మిషన్, గంజాయి రవాణాకు ఉపయోగించే ఒక బైక్, అతని సెల్ ఫోన్ ను వీటన్నిటిని సీజ్ చేసి నిందితుడు భూపేందర కుమార్ శర్మపై కేసులు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం సంగారెడ్డి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. మిగిలిన నిందితులు మిథున్, రోహిత్‌లు పరారీలో ఉన్నట్లు సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దశదిన కర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణ శివారులోని ఎస్వీఎస్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు నక్క నాగరాజ్ గౌడ్ తండ్రి నరసింహ గౌడ్ దశదిన కర్మ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయనతోపాటు ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మెన్‌లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, ఆర్.వెంకటేశ్వర్లు, జీవీ శ్రీనివాస్, విఠల్, ప్రభూ గౌడ్, జలందర్ తదితరులున్నారు.

సాయుధ పోరాట అమరుడు దొడ్డి కొమురయ్య



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

న్యాల్‌కల్ మండలంలోని మల్గి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దొడ్డి కొమరయ్య జయంతి పురస్కరించుకొని మాజీ సర్పంచ్ జెట్టి గొండ మారుతి కురుమ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించిరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొమురయ్య దొరల దురాగతాలపై తిరగబడిన బహుజన ఆత్మగౌరవ ప్రతీకగా, నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ ఎంపీటీసీ శివానంద, శ్రీపతి కురుమ సంఘం ఘలప్ప, అనిల్, సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనలో ముందస్తు అరెస్టులు

-చలో హెచ్‌సీయూ కార్యక్రమంకి తరలిన విద్యార్థి నాయకుల అక్రమ అరెస్టులు

నవతెలంగాణ-సంగారెడ్డి



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడేందుకు పోరాడుతున్న విద్యార్థులను ముందస్తుగా అరెస్టు చేయడం దేనికి సంకేతమని ఏబీవీపీ రాష్ట్ర కార్య సమితి సభ్యుడు ఆకాష్ ప్రశ్నించారు. గురువారం చలో హెచ్‌సీయూ కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తు అక్రమంగా విద్యార్థి నాయకులను ఉదయం 3 గంటలకు పోలీసులు అరెస్టు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హెచ్‌సీయూ క్యాంపస్‌లో 400 ఎకరాల భూమిని ప్రయివేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నారన్నారు. విద్యార్థుల గొంతును నొక్కాలని చూస్తే, తెలంగాణలో ఆత్మగౌరవ ఉద్యమం మరింత మిన్నంటుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి యువత ఏకమై ప్రభుత్వంపై ప్రతిఘటన తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పిలుపుమేరకు గురువారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి బయలుదేరుతున్న జీజేపీ కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసిన సంగారెడ్డి పోలీస్‌కు తరలించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు ద్వారక రవి మాట్లాడుతూ.. యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మి వేయడానికి చూస్తుందని మండిపడ్డారు. అరెస్టుతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. అరెస్ట్ అయిన వారిలో మందుల నాగరాజ్, నాయి కోటి రమేష్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు కసినివాసు, శ్రీనివాస్ రెడ్డి, తిరుమలేష్, పవన్ తదితరులున్నారు.



జహీరాబాద్ ప్రజలకు మెరుగైన సేవలే తమ లక్ష్యం

-ప్రముఖ వ్యాపారవేత్త మాన్ కాల్ తిరుమల్ గుప్తా

నవతెలంగాణ-జహీరాబాద్



వైద్యరంగంలో జహీరాబాద్ ప్రజలకు మెరుగైన సేవలు అందించటమే తమ లక్ష్యమని ప్రముఖ వ్యాపారవేత్త మాన్ కాల్ తిరుమల్ గుప్తా అన్నారు. గురువారం పట్టణంలోని మహంకాల్ బాంకెట్ హాల్ నందు వాసు మెడికల్ హెూల్‌సెల్ దుకాణాన్ని తన భాగస్వాములతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..మహంకాల్ సుభాష్ గుప్తా ఆశీర్వాదంతో ఈ ప్రాంతంలో వ్యాపారాలను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తున్న ఘనత తమ బృందానికే దక్కుతుందన్నారు. వివిధ వ్యాపారాలతో ఎంతోమందికి నైతికంగా అనైతికంగా ఉపాధి కల్పించేందుకు తమ బృందం ఎంతో ఉందన్నారు. నియోజకవర్గంలోని ప్రజలు తమకు అన్ని విధాల సహకరిస్తున్నారన్నారు. పట్టణంలో తమ తాత ముత్తాతల నుంచి పెయింట్స్, హార్డ్వేర్, ఇంటర్నేషనల్ లాడ్జింగ్, బాంకెట్ హాల్స్, చిట్ ఫండ్, రియల్ ఎస్టేట్ వ్యాపారాలను నిర్వహిస్తూ విజయవంతంగా అన్ని వ్యాపారాలను కూడా కొనసాగిస్తున్నామన్నారు. మెడికల్ రంగంలో పథమంగా వ్యాపారాన్ని బృందం సభ్యులతో కలిసి ప్రారంభించామన్నారు. మెరుగైన మందులను తక్కువ ధరకు సరఫరా చేసి స్థానికంగా ఉన్నటువంటి రోగులకు సేవలు అందించాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ గుప్తా, మాజీ టీజీఐడీసీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్, నాయకులు కుదుబోదిన్, తాజూద్దీన్, మహమ్మద్ బాసిత్, శ్రీకాంత్ రెడ్డి, నరసింహారెడ్డి, వాసు, డాక్టర్ శేషు, డాక్టర్ అజయ్ శారద, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ మహాసభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మెదక్‌డెస్క్



వరంగల్‌లో ఈనెల 27న జరగబోయే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశంలు అన్నారు. రజతోత్సవ మహాసభ కార్యక్రమం గురించి గురువారం సదాశివపేట పట్టణంలో వారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. మహాసభకు సదాశివపేట పట్టణం నుంచి పెద్ద సంఖ్యలో ముఖ్య కార్యకర్తలు తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఇంద్రమోహన్ గౌడ్, సాతాని శ్రీశైలం, మోబిన్, నజీర్, విద్యాసాగర్ రెడ్డి, ప్రకాష్, సత్యం, యువత అధ్యక్షులు నాని, బీఆర్ఎస్ పార్టీ వార్డు ఇన్చార్జిలు నాగుల విజయ కుమార్, దిడిగే నాగేష్, అవినాష్, బరాడి శివ, ఫణి తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో సన్న బియ్యం పంపిణీ చేసిన అధికారులు, నాయకులు



నవతెలంగాణ-మునిపల్లి

మండల పరిధిలోని బుసరెడ్డిపల్లిలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సార్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సన్న బియ్యంను గురువారం పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ సీఎం ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకొన్నారన్నారు. ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేశం, అంజయ్య, వీర్ శెట్టి, కుమార్, ప్రభు, నాయబ్, పడుమటి కుమార్, పెద్దాపురం మల్లేశం, వీరేశం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్‌డెస్క్

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని టీజీఐఐసీ చైర్మెన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి అన్నారు. సదాశివపేట మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంను ఆమె చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి, గతంలో ఇచ్చే దొడ్డు బియ్యం తినే పరిస్థితి లేకుంటే అది చూసి సీఎం రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మెన్ రామ్‌రెడ్డి, తహసీల్దార్ సరస్వతి, నాయబ్ తహసీల్దార్ వీరేశం, మండల అధ్యక్షుడు సిద్ధన్న, మండల ఉప అధ్యక్షుడు దస్తూరి విట్టల్, గ్రామ సెక్రెటరీ అనిల్ కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, ప్రభు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మనూర్

నాగల్గిద్దా, మనూర్ మండలాల పరధిలోని గ్రామాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం కొనసాగుతుంది. గురువారం గూడూర్, దోసపల్లి తదితర గ్రామాల్లో బియ్యం పంపిణీ కార్యక్రమాలను మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, బీరదార్ దత్తులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పేద ప్రజలకు ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రేస్ ప్రభుత్వం అంటేనే పేదల పక్షామన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు అందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నాగల్గిద్దా మండలంలోని ముక్టపూర్ గ్రామంలో గురువారం నారాయణ ఖేడ్ ఆర్డీఓ అశోక చక్రవర్తి సన్న బియ్యం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శివరామకృష్ణ, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-న్యాల్‌కల్

పేదలకు ఆహార భద్రత కల్పించడం కొరకు



రాష్ట్ర ప్రభుత్వం ఉచిత సన్న బియ్యం పథకాన్ని పంపిణీలో భాగంగా పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బసంతపూర్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డీసీసీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గుంజేటి చంద్రప్ప సన్న బియ్యం పథకంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలోని సంక్షేమ పథకాలు సాధ్యమవుతుందన్నారు. హద్నూర్, రేజింతల్, గుంజేటి, మెటల్ కుంట, టెకుర్, మామిడిగి, న్యామతబాద్, పలు గ్రామాల్లో రేషన్ షాపుల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చంద్రప్ప, ఉచిత సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పలు గ్రామాల నాయకులు ఏఎంసీ వైస్ చైర్మెన్ తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీ నల్లవల్లి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, టేకుర్ నాగేష్, నర్సింలు పటేల్, తదితరులు పాల్గొన్నారు.



తూప్రాన్‌లో శివాజీ మహారాజ్ వర్ధంతి



నవతెలంగాణ-తూప్రాన్

ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతిని పురస్కరించుకొని తూప్రాన్‌లోని నర్సాపూర్ చౌరస్తా శివాజీ ఎక్స్ రోడ్‌లో ఘనంగా నిర్వహించారు. తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షులు భూమన్న గారి జానకిరామ్‌గౌడ్ నాయకత్వంలో శివాజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశం కోసం శివాజీ మహారాజ్ చేసిన అపారమైన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ లీడర్ తట్టి విట్టల్, నరసింహ రెడ్డి, రామినిగారి మహేష్ గౌడ్ , రసమల వెంకట్ నర్సింహా రెడ్డి, నవీన్, అశోక్ పాల్గొన్నారు.

కూచిపూడి కళాకారులకు ఎమ్మెల్యే ప్రశంసలు



నవతెలంగాణ-పాపన్నపేట

ఇటీవల హైద్రాబాద్‌లో జరిగిన కూచిపూడి నృత్య పోటీల్లో విశేష ప్రతిభ కనబర్చి, నంది అవార్డులు పొందిన కళాకారులు చిన్నారులను మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు గురువారం ప్రశంసించారు. కార్యక్రమంలో కూచిపూడి నృత్యకళా కారిణులు, టీచర్ శివాణిలను అభినందించారు.

టీచర్ అసభ్య ప్రవర్తనపై విచారణ

నవతెలంగాణ-పాపన్నపేట

మండలంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో మహిళా టీచర్‌పై తోటి టీచర్ అసభ్యంగా ప్రవర్తించాడని వచ్చిన ఆరోపణలపై పాపన్నపేట ఎంఇఓ ప్రతాప్ రెడ్డి, కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీనివాస్ రావు గురువారం విచారణ జరిపారు. డిఇఓ రాధాకిషన్ రావు ఆదేశాల మేరకు విచారణ జరిపి, స్థానిక హెచ్‌ఎం,టీచర్లు, మధ్యాహ్న భోజన ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీ మహిళల నుండి లిఖిత పూర్వ వివరణ తీసుకున్నట్లు తెలిపారు.ఈ నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు వివరించారు.

4న పోచమ్మ దేవాలయ వార్షికోత్సవం

నవతెలంగాణ-పాపన్నపేట

ఈ నెల 4న కొడుపాకలో పోచమ్మ దేవాలయ వార్షికోత్సవం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఉదయం 8 గంటలకు పూజలు, సాయంత్రం బోనాలు తీస్తారని చెప్పారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ నెల 6న సీతారామ కళ్యాణం మండల పరిధిలోని లక్ష్మీనగర్‌లో సీతారామ కల్యాణం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 10.30 గంటలకు జరిగే కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

గ్రామాల అభివృద్ధికి ఫ్లెమింగ్ సహకారం అందిస్తున్నాం

-ఎండీ ప్రకాష్, డైరెక్టర్ రామ్ కుమార్

నవతెలంగాణ-శివ్వంపేట

గ్రామాల అభివృద్ధికి ఫ్లెమింగ్ లేబరోటారీస్ కంపెనీ సహకారం మరింతగా అందిస్తామని ఫ్లెమింగ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్, డైరెక్టర్ రామ్ కుమార్ అన్నారు. మండలంలోని లచ్చిరెడ్డి గూడెం గ్రామంలో కంపెనీ సీఎస్ఆర్ నిధులతో నిర్మించతలపెట్టిన మినరల్ వాటర్ ప్లాంట్ భవన నిర్మాణానికి గురువారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండీ ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గ్రామాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన, పలు సామాజిక సేవా కార్యక్రమాలను గ్రామస్తుల సూచనల మేరకు చేపట్టడం జరుగుతుందన్నారు. అడిగిన వెంటనే కాదనకుండా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు సహాయం అందిస్తున్న ఫ్లెమింగ్ కంపెనీ యాజమాన్యానికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో కంపెనీ ఎచ్ ఆర్ రాజేందర్, మేనేజర్ బాలచందర్, మాజీ సర్పంచ్ ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, చెరుకుపల్లి నర్సింహారెడ్డి, సురేష్ గౌడ్, మాణిక్యరెడ్డి, కుమార్, ప్రశాంత్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, వెంకటేష్, జైపాల్ రెడ్డి, సీతారాం రెడ్డి పాల్గొన్నారు.

బీవీఆర్‌ఐటీని సందర్శించిన కెనడా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్స్

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణ సమీపంలోని బీవీ రాజు ఇంజనీరింగ్ కళాశాలను గురువారం కెనడా దేశంలోని ప్రఖ్యాత విడ్సర్ విశ్వవిద్యాలయ ప్రతినిధులు సందర్శించి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యాసాకారాన్ని బలోపితం చేయడం, పరిజ్ఞానం పంచుకోవడంపై ఉపన్యాసం ఇచ్చారు. ఈ సందర్భంగా వి డ్సర్ విశ్వవిద్యాలయ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ స్ట్రా టజిక్, ఎన్రోల్మెంట్ సీనియర్ ఇంటర్నేషనల్ ఆఫీసర్ డాక్టర్ క్రీ, డాక్టర్ క్రిస్ బుష్ మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా దక్షిణ భారత విద్యార్థులు విండ్సర్ విశ్వవిద్యాలయంలో ఉన్నారని అన్నారు. కెనడా భద్రత అలాగే ఒంటారియో రాష్ట్ర వాతావరణం అనుకూలంగా ఉండడం వల్ల అంతర్జాతీయ విద్యార్థులకు ఇది ఒక అద్భుతమైన గమ్యస్థానం అని పేర్కొన్నారు. విద్య నేర్చుకునేందుకు మంచి విషయ విద్యాలయం అని వారు గుర్తు చేశారు. శ్రీ బ్రెట్ పార్ణోక్స్ అసోసియేట్ ప్రొఫెసర్ ఓడిట్ స్కూల్ ఆఫ్ బిజినెస్ వారు మాట్లాడుతూ జనరేటివ్ ఏ, ఎల్ వ్యాపారంలో అవకాశాలు సవాలు అనే అంశంపై అవగాహన కల్పించారు. భాష నమూనాలు ఎల్.ఎల్.ఎం.ఎస్ సమాచారాన్ని ఎలా సేకరిస్తాయో ఎలా ప్రాసెస్ చేస్తాయో వివరించారు. కెనడాలోని షాపింగ్ మాల్స్ లో ఏ ఎల్ ప్రభావం పై ఉదాహరణలు అందించారు. కెనడా దేశానికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ బిల్వాన్ హేస్ట్ డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఇంజనీరింగ్ వారు మాట్లాడుతూ వాతావరణ పరిస్థితుల గురించి వివరణాత్మకంగా వివరించడంతోపాటు విద్యార్థుల జీవిత శైలిని ప్రతిబింబించే వీడియోను ప్రదర్శించారు. విద్యార్థులకు ఆర్థికంగా సహాయపడి కో-ఆప్ ప్రోగ్రామ్ల ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ విష్ణు విద్యా సంస్థల వైస్ చైర్మెన్ రవిచంద్రన్ రాజగోపాల్, ప్రిన్సిపాల్ సంజయ్ దుబే, మేనేజర్ బాపిరాజు తదితరులు ఉన్నారు.



మాసాయిపేటలో సన్నబియ్యం పంపిణీ

నవతెలంగాణ-వెల్దుర్తి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం కార్యక్రమాన్ని గురువారం మాసాయిపేట్ మండల కేంద్రంలో ఆర్డిఓ జయచంద్ర రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచి నాగరాజ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు కడుపునిండా భోజనం అందించే సంకల్పంతో సన్న బియ్యం అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి వివిధ రకాల సంక్షేమ పథకాల ద్వారా అందరి ఆదుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.



నేడు కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

తహసీల్దార్ కమలాద్రి

నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన కళ్యాణలక్ష్మీ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి అందజేయనున్నట్లు మండల తహసీల్దార్ కమలాద్రి గురువారం తెలిపారు. శుక్రవారం ఉదయం నర్సాపూర్ సాయికృష్ణ పంక్షన్ హాలులో జరిగే అధికారిక కార్యక్రమంలో కళ్యాణలక్ష్మీ చెక్కులతో పాటు రేషన్ కార్డు కలిగిన వారందరికీ ప్రభుత్వం నుంచి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం కూడ ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని కళ్యాణలక్ష్మీ లబ్ధిదారులతో పాటు, మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తప్పకుండ పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



ఒలంపియాడ్ పరీక్షల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-తూప్రాన్

ఒలంపియాడ్ పరీక్షల్లో తూప్రాన్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు 2025లో ప్రభంజనం సృష్టించారు. నిహాల్ దీక్షిత్ (సి4-ఐకాన్), గ్రాండ్ ప్రైజ్ ల్యాప్టాప్ బహుమతిగా పొందాడు. ఈ ఫలితాల్లో 73 మంది ఎంటీఎస్ఓ, ఏం.ఈ.టి.ఎస్.ఓ- 16 మంది విద్యార్థులు,27 ఏ టి.ఎస్.ఓ, 27 ఎస్.టి.ఎస్.ఓ, 49 ఈ.టి.ఎస్.ఓ, 20 జీ.టి.ఎస్.ఓ.యు), 10 2 ఈ.వై.ఎస్.ఓ.లో కనబర్చి ల్యాప్టాప్లు, ట్యాబ్ లు, గోల్డ్ మెడల్స్, మెరిట్ సర్టిఫికేట్స్ బహుమతులుగా పొందారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కొంపల్లి జోన్ ఎజియం. రమణ రావు, అర్.ఐ, చక్రి, జోన్ కోఆర్డినేటర్ రవి, పాఠశాల పిన్సిపల్ రామకృష్ణారావు, డీన్ అశోక్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సి.ఇంచార్జి రాజేష్, ప్రసాద్, శేఖర్, శ్రీధర్ గౌడ్,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



బీవీఆర్ఐటీలో ప్రారంభమైన జాతీయస్థాయి 2025 హ్యాకథాన్ కార్యక్రమం

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణ సమీపంలోని బీవీబివి రాజు ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయస్థాయి 24 గంటల హ్యాక్ పినిటి, 2025హ్యాకథాన్ కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కెవ్వస్ట్ డయాగ్నస్టిక్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, నంది లీడ్ సొల్యూషన్ ఆర్కి టెక్ట్ సత్య ప్రసాద్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సూచించారు. దీంతో మంచి ప్యాకేజీలతో ఉద్యోగాలను సాధించవచ్చని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విష్ణు ఇండస్ట్రీ రిలేషన్ డైరెక్టర్ సతీష్, హెచ్ఓడి కల్పన, 129 టీంలు పాల్గొన్నాయి.



విశ్వవిద్యాలయ భూముల అమ్మకం విరమించుకోవాలి

నవతెలంగాణ-బెజ్జంకి



హైదారాబాద్ కేంద్రియ విశ్వవిద్యాలయ భూముల అమ్మకాన్ని విరమించుకోవాలని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. విశ్వవిద్యాలయ భూముల అమ్మకాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని తలపెట్టిన అసెంబ్లీ ముట్టడికి ఎస్ఎఫ్ఐ,ఏఐఎస్ఎఫ్ నాయకులు తరలివెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషనుకు తరలించారు. ఎస్ఎఫ్ఐ నాయకుడు సాయికృష్ణ, ఏఐఎస్ఎఫ్ నాయకుడు సంగెం మధు, దొంతరవేణి మహేశ్ ముందస్తు అరెస్టయిన వారిలో ఉన్నారు.

నవతెలంగాణ 8
సిద్దిపేట
శుక్రవారం | 04 ఏప్రిల్ 2025 | www.navatelangana.com

ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి

నవతెలంగాణ-దౌల్తాబాద్



దేశ భక్తికి మారుపేరు ధీరత్వానికి నిలువెత్తు నిదర్శనం ఏప్రిల్ 3 న 1680 లో 50 వ ఏటా వయస్సులో మరణించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి మరాఠా యోదుడు.. భవానీ మాత చేత వీరఖడ్గం పొంది నా గమ్యం..గమనం..హిందుత్వమని నినదించినవాడు మొఘలు సామ్రాజ్యాన్ని ఎదురించి ఛత్రపతిగా పేరుకెక్కినవాడు నేను బయలుదేరాను, ఇది నా సమయం. సప్తసింధువును యవన నుండి విడిపించి, కాశీ విశ్వనాథుని మరియు ఇతర జ్యోతిర్లింగాలను రక్షించి, హైందవీ స్వరాజ్యంలోకి తీసుకరావడానికి ఛత్రపతి ప్రాణాలను త్యాగం చేశారు ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తు ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ యూత్ ప్రధాన కార్యదర్శి నవీన్ యాదవ్ ఉపాధ్యక్షుడు సురేష్ యూత్ సభ్యులు శ్రీకాంత్ భాను ప్రవీణ్ రాహుల్ నరేందర్ అజయ్ సందీప్ వేదవ్యాస్ పాల్గొన్నారు.

నేను శిలా ఫలకాన్ని..!

నవతెలంగాణ-దుబ్బాక



దుబ్బాక మున్సిపల్ కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద నూతన లైబ్రరీ భవన నిర్మాణం కోసం వేసిన శిలాఫలకాన్ని నేను. 2019 సెప్టెంబర్ 1 న అప్పటి మంత్రి తన్నీరు హరీశ్‌రావు దివంగత దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డితో కలిసి నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి నన్ను ఇక్కడ స్థాపించారు. రూ.2 కోట్ల (ఎస్ డీఎఫ్ నిధులు) తో నిర్మించాలని తలిచారు.ఇప్పటికీ ఐదున్నర ఏళ్ళు అవుతున్నా.. ఎలాంటి పురోగతి లేదు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి నూతన లైబ్రరీ భవనాన్ని నిర్మించి నాకు సార్థకత చేకూర్చాలని కోరుకుంటున్నా.

అంకితభావంతో పనిచేయాలి



నవతెలంగాణ-దుబ్బాక

దేశ సేవ కోసం పాటుపడుతూ కర్తవ్య నిర్వహణ పట్ల అంకితభావంతో పనిచేయాలని సీఐ పీ.శ్రీనివాస్ అన్నారు.ఇటీవలే భారత జవాన్లుగా ఎంపికైన దుబ్బాక పట్టణ కేంద్రానికి చెందిన గౌతం,మున్సిపల్ పరిధిలోని చెల్లాపూర్, దుంపలపల్లి వార్డులకు చెందిన సాయివర్ధన్,రాకేష్ లను సీఐ శ్రీనివాస్ అభినందిస్తూ.. గురువారం దుబ్బాకలోని సీఐ కార్యాలయంలో శాలువాలతో సన్మానించారు.సీఐ మాట్లాడుతూ,ఆర్మీ జవాన్లుగా ఎంపికైన వీరిని ఇక్కడి యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.దేశ రక్షణలో ఉత్తమ సేవలు అందించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

చదువుల్లో రాణిస్తూ క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కోహెడ వాసి

ఆల్ ఇండియా యూనివర్సిటీ క్రీడా పోటీలకు ఎంపికైన హరిప్రసాద్
మోడల్ స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు భరత్ రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

చదువుల్లో రాణిస్తూ క్రీడల్లో కూడా ఉత్తమ ప్రతిభను కనబరుస్తూ ఆల్ ఇండియా యూనివర్సిటీ క్రీడా పోటీలకు హరిప్రసాద్ ఎంపికైనట్లు మోడల్ స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు భరత్ తెలిపారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలానికి చెందిన హరి ప్రసాద్ సిద్దిపేట జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారన్నారు. చదువుతోపాటు క్రీడల్లో పాల్గొని ఆల్ ఇండియా యూనివర్సిటీ క్రీడా పోటీలకు ఉస్మానియా యూనివర్సిటీ తరపున ఎంపికైనట్లు తెలిపారు. హరి ప్రసాద్ చిన్ననాటి నుండే ఆటల పోటీలలో చురుకుగా పాల్గొనేవారని పేర్కొన్నారు. అతని ప్రతిభను చూసి తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నరేందర్ రెడ్డి రూ.10వేల ఆర్థిక సాయం అందజేసినట్లు గుర్తు చేశారు. ఈ నెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు పంజాబ్‌లోని లవ్లీన్ టెక్ స్కిల్స్ యూనివర్సిటీలో జరిగే ఆల్ ఇండియా యూనివర్సిటీ టగ్ ఆఫ్ వార్ పోటీలకు హాజరు కానున్నట్లు తెలిపారు. ఆల్ ఇండియా యూనివర్సిటీ క్రీడా పోటీలలో పాల్గొంటున్న హరి ప్రసాద్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్, కోహెడ మండల నాయకులు సీనియర్ క్రీడాకారులు క్రీడా సంఘాలు యువతీ యువకులు, ప్రజాప్రతినిధులు తదితరులు అభినందించారు.


గోకులాశ్రమంలో బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

మానవులందరికీ ధర్మాచరణ ఆరోగ్య ఆహార విధానం తోటి ప్రాణుల సంరక్షణ మొదలైన విషయాలపై అవగాహన కల్పించడం కొరకు శ్రీ వశిష్టపరంపర ఆధ్యాత్మిక ట్రస్టు కృషి చేస్తుందని ట్రస్టు వ్యవస్థాపక సభ్యులు మాత సరళాదేవి అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం వెల్కటూర్ గ్రామంలో గోకులాశ్రమం స్థాపించి 15 సంవత్సరాలు నిండిన సందర్భంగా గురువారం బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ ఇప్పటివరకు 300 మంది శిష్యులకు గోకుల ఆశ్రమంలో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ట్రస్టు ఆధ్వర్యంలో పలుచోట్ల నిత్యం అన్నదాన కార్యక్రమాలను ఉచిత యోగా తరగతులను పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం ఆశ్రమంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోకులాశ్రమ వ్యవస్థాపకులు మధుసూదనార్యులు, ఆధ్యాత్మిక గురువులు సత్యజిత్, ఆస్ట్రాలజిస్ట్ ఎస్వీఎస్ రాజా, ట్రస్టు సభ్యులు మోహనయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కమిషనర్‌ను కల్సిన పీపీ ఆత్మరాములు



నవతెలంగాణ- సిద్దిపేటఅర్బన్

సిద్దిపేట ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ సెషన్ కోర్టు, స్పెషల్ ఫోక్సో కోర్టు నూతన పిపిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఏ. ఆత్మ రాములు గురువారం మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ అనురాధను కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అభినందించారు. ఫోక్సో, మహిళలకు సంబంధించిన కేసులలో హత్య కేసులలో నేరస్తులకు శిక్షలు పడే విధంగా కృషి చేయాలని, కేసులలో శిక్షల శాతం పెంచాలని సూచించారు.

కురిసిన జల్లులు... చల్లబడ్డ వాతావరణం

నవతెలంగాణ-సిద్దిపేట



గురువారం సాయంత్రం ఒకసారిగా వర్షపు జల్లులో కురియడంతో వాతావరణము ఒక్కసారిగా చల్లబడింది. వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం షెడ్ల కింద ఉండడంతో ధాన్యానికి నష్టం జరగలేదు.

ఆక్రమించిన భూదాన్ భూమిని ప్రభుత్వం స్వాధీన పరుచుకోవాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్

నవతెలంగాణ- సిద్దిపేట అర్బన్



చేర్యాల మండల కేంద్రంలో కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆక్రమించిన భూదాన్ భూమిని పట్టా పాసుబుక్కులు రద్దు పరచి ప్రభుత్వం వెంటనే స్వాధీనపరుచుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శశిధర్ మాట్లాడుతూ చేర్యాల రెవెన్యూ శివారులోని 1030 సర్వే నంబర్‌లో 7-01 ఎకరముల విస్తీర్ణం కల్గిన భూదాన భూమిని ఆక్రమించుకొని కొమ్మూరి అనుభవిస్తున్నాడన్నారు. కొమ్మూరి ప్రతాపరెడ్డి భూదాన భూమిని పొందేందుకు ఏ మాత్రం అర్హత లేదన్నారు. పేదలకు దాన పూర్వకంగా ఇచ్చిన ఈ భూదాన్ భూమి ఆక్రమణకు సంబంధించిన అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ ఆధారాలను, రికార్డులను తారుమారు చేసి అవినీతికి పాల్పడి అధికారులను లోబర్చుకుని భూదాన భూమిని అక్రమంగా ఆక్రమించుకున్నాడని విమర్శించారు. వెంటనే ఈ భూమిని ప్రభుత్వం స్వాధీన పరుచుకోవాలన్నారు. ఈ భూమికి సంబంధించిన పట్టా పాస్ బుక్కులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, బండ కింది అరుణ్ కుమార్, చొప్పరి రవికుమార్, దూల్మిట్ట మండల కార్యదర్శి పోతిరెడ్డి రాజు పాల్గొన్నారు.

ప్రశంసా పత్రం మున్సిపల్ కమిషనర్‌లు

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



సిద్దిపేట పురపాలక సంఘం 2024-25 సంవత్సరానికి 84.15 శాతం పన్ను వసూలు చేసి అత్యుత్తమ పనితీరును కనబరిచారు. ఇందుకుగాను సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్‌కు సిడిఎంఎ కమిషనర్ డా.శ్రీదేవి గురువారం ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ సిద్దిపేట పురపాలక పాలకవర్గం, మున్సిపల్ సిబ్బంది, పట్టణ ప్రజల సహకారంతో పన్ను వసూలు చేయగలిగామని, ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అన్ని రంగాల్లో సిద్దిపేట పట్టణాన్ని ముందంజలో ఉంచుటకు కృషి చేద్దామని మున్సిపల్ కమిషనర్ అన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఇంటి పన్నులు, నల్ల బిల్లులు వసూలు చేయడంతో మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్యకు ప్రశంస పత్రం దక్కింది. గురువారం సీడీఎంఎ కమిషనర్ శ్రీదేవి ప్రశంస పత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పన్నుల వసూళ్లలో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రశంస పత్రం తనకే కాకుండా మున్సిపల్ లో పన్నుల వసూల్లో సహకరించిన వారందరికీ దక్కినట్లేనన్నారు. పన్నులు చెల్లించిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తున్న గజ్వేల్ ప్రజలకు ధన్యవాదాలు అన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

నవతెలంగాణ-మర్కుక్



కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ముందుండాలని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలో ని దామరకుంట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్నబియ్యం కార్యక్రమాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పత్తి నర్సింలుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పతి సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని రానున్న స్థానికసంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు అందరూ కలసికట్టుగా పని చేయాలన్నారు. త్వరలో జిల్లా అంతటా పర్యటిస్తామన్నారు. రాష్ట్ర, జాతీయ నాయకత్వం ఇచ్చే ప్రతి పిలుపులో మండల స్థాయి నుంచి రాష్ట్ర కమిటీ వరకు ఉన్న అందరూ పాల్గొనాలన్నారు. హెచ్సీయు భూముల మీద ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని, సామాజిక మాధ్యమంలో చురుకుగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బబ్బూరి మల్లేశం గౌడ్, మండల అధ్యక్షులు కనకయ్య గౌడ్, ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిక్షపతి, ఆంజనేయులు ,, శ్యాంప్రసాద్ గౌడ్,అప్పాల శ్రీకాంత్, తదితతరులున్నారు.

ఘనంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం

నవతెలంగాణ- గజ్వేల్



ప్రభుత్వ డిగ్రీ కో ఎడ్యుకేషన్ కళాశాల (అటానమస్)లో కళాశాల వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నిక్కత్ అంజుమ్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ప్రముఖ విద్యావేత్త, మాజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏ. శ్రీనివాసరెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు అదృష్టవంతులన్నారు. ఈ కళాశాలలో ఉన్నన్ని మౌలిక సదుపాయాలు తెలంగాణలోనే కాకుండా యావత్ భారతదేశంలో ఏ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇన్ని మౌలిక సదుపాయాలు విద్యార్థులకు కల్పించడం లేదన్నారు. విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం విద్యార్థి దశలో సుమారు ఐదు సంవత్సరాలు పట్టుదలతో, శ్రద్ధతో అంకుటిత దీక్షతో చదివితే జీవితాంతం సుఖపడవచ్చు అన్నారు. అలా కాకుండా విద్యార్థి దశలో సమయాన్ని వృధా చేస్తే జీవితాంతం కష్టపడాల్సి వస్తుందన్నారు. ప్రతి విద్యార్థి శ్రమే ఒక ఆయుధంగా చదివితే విజయం తమ బానిసై తమ వెంటే వస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు కాలేజీ ఎడ్యుకేషన్ వారు ఎప్పటికప్పుడు నిత్య నూతనమైన మార్పులను తీసుకొస్తుందన్నారు. అందులో భాగంగానే విద్యార్థులలోని శక్తి సామర్థ్యాలను, ప్రతిభాపాటవాలను వెలికితీయడానికి జిజ్ఞాస లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ర్యాంకులే పరమావధిగా కాకుండా జీవితంలో తమ కాళ్ళపై తాము ఏ విధంగా నిలబడొచ్చో శిక్షణ నిచ్చే వేదికలుగా ఉన్నాయని పేర్కొన్నారు. నేడు విద్యార్థులు డ్రగ్స్ లాంటి ప్రమాదకరమైన వాటి నుండి జాగ్రత్త పడి తమ భవిష్యత్తును తామే నిర్మించుకోవాలన్నారు . అదృష్టవశాత్తు ఈ కళాశాల కో ఎడ్యుకేషన్ కళాశాల గా మారడం వల్ల ఆడపిల్లలకు ఎన్. సి. సి.లాంటి వాటిలో చేరడానికి మంచి అవకాశం లభిస్తుందని అన్నారు. వచ్చే అకాడమిక్ ఇయర్ నుండి ఈ కళాశాల అటానమస్ గా మారడం ఈ ప్రాంత వాసులందరికీ శుభ సూచకమని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డా. నిక్కత్ అంజుమ్ మాట్లాడుతూ అందరి కృషి ఫలితంగా ఈ కలశాల తిరిగి కో ఎడ్యుకేషన్ గా మారిందన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి మన కళాశాల అటానమస్ గా మారడం గజ్వేల్ పరిసర ప్రాంత విద్యార్థిని విద్యార్థులకు చాలా అదృష్టంగా పేర్కొన్నారు. ఈ కళాశాలలో చదివిన చాలామంది విద్యార్థులు అత్యున్నతమైన స్థానాన్ని పొందాలని పేర్కొన్నారు. ఈ మధ్యకాలంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన పలు రకాలైన విభాగాలలో అనేక ప్రభుత్వ ఉద్యోగాలు ఈ కళాశాల విద్యార్థులు పొందడం జరిగిందన్నారు. బహుళ జాతి కంపెనీలకు సంబంధించినటువంటి వారు స్వయంగా వచ్చి మన కళాశాలలో జాబ్ మేళాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆయా జాబ్ మేళలో పదుల సంఖ్యలో మన కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఉద్యోగాలు పొందడం జరిగిందని పేర్కొన్నారు. గత నెలలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన అగ్ని వీర్ పరీక్షలలో సైతం మన కళాశాలకు చెందిన విద్యార్థులు ఉద్యోగాలను పొందడం శుభసూచికమన్నారు. ఇలా దినదినాభివృద్ధి చెందుతున్న మన కళాశాలలను మరింత అభివృద్ధి దిశగా తీసుకువెళ్లడంలో సి .పి. డి .సి .మెంబర్లతో పాటు ఈ కళాశాల పూర్వ విద్యార్థులు, విద్యావంతులు, ప్రజాప్రతినిధులు, కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం, కళాశాల సి.పి.డి.సి. మెంబర్లు టి . లక్ష్మణ్, గోపాల్ రెడ్డి, రాజమౌళి, డా. పద్మజ్యోతి, కె. సుభాష్ చంద్రబోస్, ప్రొఫెసర్ ఎం. శ్రీధర్, బంగారు పతకదాతలు డా. బండి రాజు, శ్యామ్ మనోహర్, వైస్. ప్రిన్సిపల్ ఎస్. గణపతి రావు, ఐక్య సి కోఆర్డినేటర్ డా. బి. వెంకటేష్, అకాడమిక్ కో ఆర్డినేటర్ కెప్టెన్ .డా. ఎం. భవాని ఎన్సిసి కోఆర్డినేటర్ ఆర్. మహేందర్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ విజయభాస్కర్ రెడ్డి, ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్స్ వై. రామచంద్రం, మహేందర్, పెద్దిరాజు, హాజరై ప్రసంగించారు. కళాశాల వార్షికోత్సవం సందర్భంగా వివిధ సబ్జెక్టులలో అత్యున్నత ప్రతిభను కనపర్చిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్‌ను ప్రధానం చేశారు. ఆటల పోటీలు సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతుల ప్రధానం చేశారు. ..

సొమ్ము కేంద్ర ప్రభుత్వానిది సోకు రాష్ట్రానిది

నవతెలంగాణ-గజ్వేల్



కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులతో ప్రభుత్వం సోకు చేస్తుందని బిజెపి గజ్వేల్ అసెంబ్లీ కో కన్వీనర్ ఎలకంటి సురేష్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి రేషన్ బియ్యంని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేస్తున్నారు. అయితే ఈ సన్న బియ్యం 5 కిలోలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందిఅని.ఒక్క కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని ఆయన అన్నారు.ఇకనైనా కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 15 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఒక్కరికి కూడా కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. ముందుగా ప్రజలందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని ఆరు గ్యారెంటీలు అమలు చెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు.

ఘనంగా శివాజీ వర్ధంతి వేడుకలు

నవతెలంగాణ -నంగునూరు



శివాజీ వర్ధంతి సందర్భంగా గురువారం నంగునూరు మండల కేంద్రంలో వీర శివాజీ యూత్ ఆధ్వర్యంలో శివాజీ విగ్రహం కు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ సామ్రాజ్య విస్తరణకు శివాజీ కృషి చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు చెలికాని యాదగిరి, అనరాజు నాగ రాజు,రంజిత్, నరేశ్,బద్దుల యాదగిరి, రాజిరెడ్డి,ప్రవీణ్, ప్రసాద్,దేవులపల్లి శ్రీకాంత్, ఉమకాంత్,భాను తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ -నంగునూరు



నంగునూరు మండలం సర్కెట గ్రామానికి చెందిన ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు గంధమాల యాదగిరి ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందిన విషయం తెలిసిందే.గురువారం దళిత జన సమితి అధినేత రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బొజ్జ యాదిగిరి అక్కడికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి మనోధైర్యం నింపి తన వంతుగా 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండె సంపత్,దళిత జన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ బొజ్జ రాకేష్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొజ్జ రమేశ్, ఇప్పల పరమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

లింగాపూర్‌లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని లింగాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గ్రామంలోని రేషన్ షాపులో పంచాయతీ కార్యదర్శి గడ్డం రాజు, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గద్దల చంద్రయ్య, ముక్క కనకయ్య, జెల్ల శ్రీనివాస్, మల్లయ్య, భాస్కర్, రామ్ రెడ్డి, డీలర్ డిష్ల నాయక్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు వసతులు కల్పించాలి



నవతెలంగాణ-మద్దూరు

ఉపాధి హామీ పథకంలో పనులకు వచ్చే కూలీలకు వసతులు కల్పించాలని మద్దూరు ఎంపీడీవో రామ్మోహన్ కోరారు. ఈ సందర్భంగా మండలంలోని రేబర్తి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఉపాధి పనుల కోసం వచ్చే కూలీలకు తాగునీటి సౌకర్యం, ఫస్ట్ ఎయిడ్ కిట్లు, కూలీలు సేద తీరేందుకు నీడ నిచ్చేందుకు టెంట్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాధవ్ యాదవ్ ఉన్నారు.

సలాకపూర్ జామియా మసీద్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని సలాక్ పూర్ జామియా మసీద్ నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు అహ్మద్ షరీఫ్, కార్యదర్శి ఎండి ఫయాజ్, సెక్రటరీగా ఎండి షాకీర్, సభ్యులుగా ఎండి మాస్యోద్దీన్, ఎండి సలీం, ఎండి ఇర్ఫాన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ముస్లిం సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. జామియా మసీద్ అభివృద్ధి, మదర్సా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఆయన తెలిపారు.

వల్లంపట్లలో చలివేంద్రం ఏర్పాటు



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని వల్లంపట్ల గ్రామంలో పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలి వేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆలేటి రజిత యాదగిరి, మాజీ ఉప సర్పంచ్ మనోహర్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వేల్పుల ప్రకాశం, గ్రామస్తులు శ్రీశైలం, పరిపూర్ణం పాల్గొన్నారు.

వ్యవసాయ కళాశాల మంజూరీ పట్ల హర్షం



నవతెలంగాణ-బెజ్జంకి

మండలానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నూతన వ్యవసాయ కళాశాల మంజూరీ చేయించడం పట్ల గురువారం మండల పరిధిలోని బేగంపేట గ్రామ ప్రభుత్వోన్నత పాఠశాల విద్యార్థులు ప్లకార్డులతో హర్షం వ్యక్తం చేస్తూ ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్‌యూఐ ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్, నాయకులు సోమ రాంరెడ్డి,నూనె రాజేందర్, సురేశ్ పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వద్దు.. అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-దుబ్బాక

వేసవి కాలం దృష్ట్యా అగ్ని ప్రమాదాలకు ఆస్కారం ఉంటుందని, ప్రజలు నిర్లక్ష్యం వహించకుండా అప్రమత్తంగా ఉండాలని దుబ్బాక ఫైర్ స్టేషన్ ఆఫీసర్ పీ.కమలాకర్ తెలిపారు. ఎక్కడైనా అగ్ని ప్రమాదాలు తలెత్తితే వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. గురువారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని బస్సు డిపోలో ఆర్టీసీ కార్మికులకు "అగ్ని ప్రమాదాలను నివారించే చర్యలు, గ్యాస్ సిలిండర్ల వినియోగం, అగ్ని ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల" పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మెన్ లక్ష్మణ్,ఫైర్ మెన్లు సందీప్ రెడ్డి, కళ్యాణ్, నరేందర్,శ్రీధర్, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

రేబర్తి పాఠశాలను సందర్శించిన డీఈవో

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని రేబర్తి జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సిద్దిపేట జిల్లా డిఈఓ శ్రీనివాసరెడ్డి, గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు చంద్ర భాను, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.